

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 138 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 24 సెప్టెంబర్ 2025 | వెల : 4/-




# 11 రాష్ట్రాలు విపరీత అప్పులు

- 28 రాష్ట్రాలలో 16 రాష్ట్రాలు రెవెన్యూ మిగులు
- 12 రాష్ట్రాల్లో రెవెన్యే లోటు
- మిగులు ఆదాయంలో యూపీ టాప్
- రెవెన్యూ మిగులు రాష్ట్రాల్లో తెలంగాణ..
- రెవెన్యూ లోటు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్

## పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి
# సమ్మక్క, సారలమ్మలు

- ఆలయాన్ని విస్తరణ, అభివృద్ధిని ముక్తకంఠంతో ఏకీభవించారు పూజారులు, ఆదివాసీ సంఘాలు
- ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించి పలు అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి ఆదివాసీ సంఘాలు తీసుకువచ్చాయి.
- మేడారం ఆలయాన్ని అభివృద్ధి చేయాలని తమ ప్రభుత్వం సంకల్పించింది
- వందరోజుల్లో అభివృద్ధి పనులు పూర్తి అయ్యేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం



**ములుగు**

ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను, విశ్వాసాలను పరిగణనలోకి తీసుకునే మేడారం ఆలయ అభివృద్ధి ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇవాళ(మంగళవారం) మేడారంలో సమ్మక్క - సారక్క అమ్మవార్లను దర్శించుకున్నారు. అమ్మవార్లకు మొక్కులు చెల్లించారు. అనంతరం మేడారం ఆలయ అభివృద్ధిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. ఆలయ అభివృద్ధి, విస్తరణకు సంబంధించిన ప్రణాళిక, డిజైన్లను పూజారులు, ఆదివాసీ సంఘాలకు వివరించారు అధికారులు. ఈ సమావేశంలో ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలు తెలుసుకున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఆలయాన్ని విస్తరణ, అభివృద్ధిని ముక్తకంఠంతో ఏకీభవించారు పూజారులు, ఆదివాసీ సంఘాలు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించి పలు అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి ఆదివాసీ సంఘాలు తీసుకువచ్చాయి. పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క - సారలమ్మ అమ్మవార్లని చెప్పుకొచ్చారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి అమ్మవార్లను దర్శించుకుంటానని గుర్తుచేశారు సీఎం రేవంత్‌రెడ్డి. ఎలాంటి లోటు - మిగతా3లో




## జీఎస్టీ సంస్కరణలు.. వేడుకల తొలిరోజు 80వేల కార్ల విక్రయాలు

- ఆటో మొబైల్ రంగానికి భారీగా ఊతమిచ్చాయి.
- నవరాత్రి వేడుకల ప్రారంభంతో దేశంలోని అన్ని కార్ల షోరూమ్‌లు వినియోగదారులతో కళకళలాడుతున్నాయి
- వినియోగదారుల రద్దీ పెరగడంతో పలు కంపెనీలు సోమవారం రికార్డు స్థాయిలో అమ్మకాలు జరిపాయి.
- కేంద్రం జీఎస్టీ సంస్కరణల్లో భాగంగా చిన్న కార్లు, ఎస్‌యూవీలపై 28 నుంచి 18శాతానికి జీఎస్టీ తగ్గించిన విషయం తెలిసిందే.



## తెలంగాణలో ఆ 23 గ్రామాల్లో
# స్థానిక ఎన్నికలపై ‘సుప్రీం’ స్టే

- 23 గ్రామాలు గిరిజన పరిధిలో లేవని 1950లో రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ
- దీనిపై 2013లో గిరిజన సంఘాలు హైకోర్టులో పిటిషన్ దాఖలు
- నిజాం ఆర్డర్ ఆధారంగా గిరిజన గ్రామాలుగా పరిగణించాలని తీర్పు
- తమ గ్రామాలను గిరిజన గ్రామాలుగా పరిగణించవద్దు

## విలవిలలాడుతున్న రూపాయి


- భారత రూపాయి మారకం విలువ సరికొత్త రికార్డు కనిష్ఠానికి
- ఫారెక్స్ మార్కెట్‌లో రూపాయి మరో 18 పైసలు బలహీనపడి, మునుపెన్నడూ లేని విధంగా 88.50 వద్ద ముగిసింది.
- మార్కెట్‌లో డాలర్‌కు డిమాండ్ పెరిగి, రూపాయిపై తీవ్ర ఒత్తిడి నెలకొంది





## కాంగ్రెస్ ఎంపీ ‘నెపోకిడ్’ పోస్ట్

- రాహుల్ గాంధీ గురించేనంటూ భాజపా సెటైర్లు
- “2023లో శ్రీలంక, 2024లో బంగ్లాదేశ్, 2025లో నేపాల్‌లో ప్రభుత్వాలు కూలిపోయాయి



## త్వరలో వందే భారత్ స్లీపర్..!

- రైల్వే మంత్రి క్లారిటీ
- ప్రస్తుతం ఒక రైలు ఢిల్లీలో సిద్ధంగా ఉంది
- మరో రైలు అక్టోబర్ 15 నాటికి సిద్ధమవుతుంది

## పేదలను దోచుకోవడానికి
# జీఎస్టీ తెచ్చారు

- జీఎస్టీ అంటే గబ్బర్ సింగ్ టాక్స్
- మంత్రి పొన్నం ప్రభాకర్
- 8 సంవత్సరాలుగా బీజేపీ ప్రజలను దోచుకుంది
- కేంద్ర ప్రభుత్వం ఇన్ని రోజులు పేద ప్రజల రక్తం తాగింది
- జీఎస్టీతో పేదలకు లబ్ది చేసినట్టు బీజేపీ నాయకులు బిల్డప్ ఇస్తున్నారు



**హైదరాబాద్**

పేదలను దోచుకోవడానికి జీఏస్టీ తెచ్చారని, జిఎస్టి అంటే గబ్బర్ సింగ్ టాక్స్ అని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. మంగళ వారం గాంధీ భవన్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ 8 సంవత్సరాలుగా బీజేపీ ప్రజలను దోచుకుందని,కేంద్ర ప్రభుత్వం ఇన్ని రోజులు పేద ప్రజల రక్తం తాగిందని ఆరోపించారు.జిఎస్టి తో పేదలకు లబ్ది చేసినట్టు బీజేపీ నాయకులు బిల్డప్ ఇస్తున్నారుజిఎస్టి అంటే గబ్బర్ సింగ్ టాక్స్ అని మొదటి నుండి చెప్తున్నాంపేదలను దోచుకోవడానికి జిఎస్టి తెచ్చారుశవ పేటికలపై, పసి పిల్లల తినుబండారాలపై కూడా జిఎస్టి వేశారుజిఎస్టి ట్యాక్స్ తో ఏదైనా మంచిపని చేశారా..? అని ప్రశ్నించారు.ఆర్థిక సంక్షోభం నుండి తప్పించుకోవడానికే మోదీ ప్రభుత్వం వెనక్కి తగ్గిందితెలంగాణకు 7 వేల కోట్ల నష్టం వస్తోంది. దీన్ని పూడ్చే బాధ్యత కేంద్రానిదేతెలంగాణ ఎంపీలు, కేంద్ర మంత్రి సంజయ్, కిషన్ రెడ్డి లు తెలంగాణకి - మిగతా3లో



## రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు

- జోరుగా కురుస్తున్న వర్షాలకు జనజీవనం స్తంభిస్తున్నది
- వర్షాలకు వదరలు పోటెత్తుతున్నాయి.
- వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి
- ఈ క్రమంలో వాతావరణశాఖ కీలక హెచ్చరికలు జారీ

## కోర్టులేమైనా డబ్బు రికవరీ ఏజెంట్లా?

- సివిల్ వివాదాలను క్రిమినల్ కేసులుగా మార్చే ధోరణిపై అసహనం
- డబ్బు రికవరీ వంటి సివిల్ వివాదంలో అరెస్ట్‌ను ఒక సాధానంగా ఉపయోగించకూడదు
- క్రిమినల్ చట్టాన్ని దుర్వినియోగం చేస్తోన్న ట్రెండ్‌ను ఇది ప్రతిబింబిస్తోంది



# భారత వరి పరిశోధన సంస్థలో శాస్త్రవేత్తల అభిప్రాయ సేకరణ





**రాజేంద్రనగర్,సెప్టెంబర్23(సూర్యేరేఖ)** భారత వరి పరిశోధన సంస్థ రాజేంద్రనగర్ రైతు కమీషనర్ వరిలో నీటి యాజమాన్యము సరైన పోషకాలు,చీడపీడల నివారణ,ప్రకృతి వ్యవసాయం వివిద అంశాల వరి పరిశోధన సంస్థ డైరక్టర్ ఇతర శాస్త్రవేతల అభిప్రాయాలు సేకరించారు.ముఖ్యంగా మట్టి నమూనా-పరీక్షించే కిటీను ఆరు తడి విదానాన్ని వాతావరణ స్థితిగతులను తట్టుకునే వరి వంగడాలను ప్రచుర్యం చేయడానికి అంగీకారం కుదుర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ డైరక్టర్ ఎం.సుందరం మహేంద్రకుమార్ ప్రసాద్ బాబు డీవీ దివాష్ ప్రసాద్ డీ.హరిప్రసాద్, ఇతర శాస్త్రవేతలు రైతు కమిషనర్ మెంబర్లు గంగాధర్ గోపాల్ రెడ్డి,సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.




# 11 రాష్ట్రాలు విపరీత అప్పులు




**న్యూఢిల్లీ :** దేశంలో రెవెన్యూ మిగులు రాష్ట్రాలు, అలాగే రెవెన్యూ లోటు రాష్ట్రాలపై కాగ్ ఆడిట్ నిర్వహించింది. కాగ్ ఆడిట్ ప్రకారం, 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెవెన్యూ మిగులు రాష్ట్రాల్లో తెలంగాణ ఉండగా, రెవెన్యూ లోటు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఉంది. మార్చి 2023 నాటికి దేశంలోని 28 రాష్ట్రాలలో 16 రాష్ట్రాలు రెవెన్యూ మిగులులో ఉండగా, మిగిలిన 12 రాష్ట్రాలు మాత్రం రెవెన్యూ లోటులో ఉన్నాయని కాగ్ ప్రకటించింది. రెవెన్యూ మిగులు ఉన్న 16 రాష్ట్రాల్లో ఉత్తర్‌ప్రదేశ్ రూ. 37 వేల 263 కోట్లతో అగ్ర స్థానంలో నిలిచింది. గుజరాత్, ఒడిశా తదితర రాష్ట్రాలు తరువాత స్థానాల్లో ఉన్నాయి. అంటే 16 రాష్ట్రాల్లో మాత్రమే వ్యయానికి మించిన ఆదాయం సమకూరింది.

పదేళ్లలో దేశం ఐదో ఆర్థిక శక్తిగా ఎదిగింది. రాబోయే ఐదేళ్లలో మూడోస్థానంలో నిలవడమే తమ లక్ష్యం అని బీజేపీ నేతలు పదే పదే చెప్పుకుంటున్నారు. 2024 ఎన్నికల మేనిఫెస్టోలోనూ దీనిని ప్రధానంగా పేర్కొన్నారు. 5 స్థానానికి వచ్చింది నిజమే కానీ, మూడోస్థానం అంత ఈజీ కాదు. ఇక ఆర్థికంగా ఎదిగినా.. అప్పుల్లో కూడా గణనీయమైన వృద్ధి కనిపిస్తోంది. కాగ్ తాజా నివేదిక ప్రకారం, 2013?14 నుంచి 2022?23 వరకు 28 రాష్ట్రాల మొత్తం ప్రభుత్వ రుణం 17.57 లక్షల కోట్ల నుండి 59.60 లక్షల కోట్లకు చేరింది, అంటే 3.3 రెట్లు పెరిగింది. ఈ పరిణామం రాష్ట్రాల ఆర్థిక ఉత్పాదకతను బలహీనపరుస్తూ, స్థూల రాష్ట్ర ఉత్పత్తి (జీఎస్‌డీపీ)లో రుణ శాతం 16.66 నుంచి 23 శాతానికి పెరిగింది. ఇది దేశ జీడీపీలో 22.17 శాతానికి సమానమైన 268.9 లక్షల కోట్ల భారాన్ని సృష్టించింది. ఈ ట్రెండ్ ఆర్థిక వృద్ధి మూలాలను దెబ్బతీస్తూ, భవిష్యత్ పెట్టుబడులకు అడ్డంకిగా మారుతోంది.రుణ స్థాయిలు రాష్ట్రాల మధ్య విస్తృతంగా మారుతున్నాయి. 2023 చివరి నాటికి, పంజాబ్ 40.35 శాతం జీఎస్‌డీపీతో అత్యధికం, నాగాలాండ్ 37.15 శాతం, పశ్చిమ బెంగాల్ 33.70 శాతంతో వచ్చాయి. ఇక బీజేపీ పాలిత గుజరాత్ 16.37 శాతం, మహారాష్ట్ర 14.64 శాతం రుణాలు నమోదయ్యాయి, అయితే ఒడిశా 8.45 శాతంతో తక్కువ రుణాలు తీసుకుంది. మొత్తంగా, ఎనిమిది రాష్ట్రాలు 30 శాతం మించిన రుణాలతో ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ఈ వైవిధ్యం పాలనా విధానాలు, ఆదాయ వనరుల పంపిణీలోని అసమానతలను ప్రతిబింబిస్తుంది.ఆంధ్రప్రదేశ్, పంజాబ్, పశ్చిమ బెంగాల్, కేరళ, బీహార్, తమిళనాడు సహా 11 రాష్ట్రాలు 2023లో ఆర్థిక నిబంధనలు ఉల్లంఘించి రోజువారీ ఖర్చులకు కూడా రుణాలు సేకరించాయి. రుణాలు పెట్టుబడులకు మాత్రమే పరిమితం కావాలి, కానీ ఈ రాష్ట్రాలు బాండ్లు, ట్రెజరీ బిల్లులు, బ్యాంకు రుణాలు, ఆర్‌బీఐ వెయ్ అండ్ మీన్స్ అడ్వాన్సులు, ఎల్ఐసీ, నాబార్డ్ వంటి మార్గాల ద్వారా దీన్ని చేశాయి. ఇది రాష్ట్రాల ఆర్థిక స్వాతంత్ర్యాన్ని హరించాయి. దీర్ఘకాలిక స్థిరత్వానికి ముప్పుగా మారింది.కాగ్ నివేదిక మోడీ పాలనా దశలో రాష్ట్రాల రుణాల భారాన్ని స్పష్టంగా వెల్లడించింది. ఆర్థిక సమతుల్యత లోపాన్ని సూచిస్తుంది. ఈ పరిణామాలు కేంద్ర?రాష్ట్ర సంబంధాల్లోని ఒత్తిడిని, ఆదాయ పంపిణీలోని సమస్యలను గుర్తుచేస్తాయి. రుణ నిర్వహణపై దృష్టి సారించకపోతే, దేశ ఆర్థిక వృద్ధి మందగించే ప్రమాదం ఉంది. యూపీ తొలి స్థానంలో ఉండగా, గుజరాత్ రూ. 19 వేల 865 కోట్లు, ఒడిశా రూ. 19 వేల 456 కోట్లు, ఝార్ఖండ్ రూ. 13 వేల 564 కోట్లు, కర్ణాటక రూ. 13 వేల 494 కోట్లు రెవెన్యూ మిగులుతో టాప్ 5లో నిలిచాయి. ఛత్తీస్‌గఢ్ రూ.8,592 కోట్లుతో 6వ స్థానం, తెలంగాణ రూ. 5,944 కోట్ల రెవెన్యూ మిగులుతో 7వ స్థానంలో నిలిచింది. ఉత్తరాఖండ్ రూ.5,310 కోట్లు, మధ్యప్రదేశ్ రూ.4,091 కోట్లు, గోవా రూ.2,399 కోట్లు రెవెన్యూ మిగులుతో టాప్ 10లో ఉన్నాయి.ఇదే సమయంలో 12 రాష్ట్రాలలో రెవెన్యూ లోటు ఉందని కాగ్ పేర్కొంది. ఆ రెవెన్యూ లోటు మొత్తం రూ. 2,22,648 కోట్లుగా ఉంది. ఈ రాష్ట్రాల్లో ఆదాయం కంటే వ్యయం ఎక్కువగా ఉంది. 2022-23లో రాష్ట్రాల రెవెన్యూ లోటును భర్తీ చేసేందుకు 14వ ఆర్థిక సంఘం రూ. 86,201 కోట్లు విడుదల చేసింది. ఇది మొత్తం లోటులో 39 శాతంగా ఉంది. బిహార్, కేరళ, మేఘాలయ, మహారాష్ట్ర రాష్ట్రాల్లో తమ రెవెన్యూ వ్యయంపై 90 నుండి 100 శాతం వరకు రాబడి అందుకున్నాయి. 2022-23లో రెవెన్యూ లోటు గ్రాంట్లు, ఆర్థిక సంఘం రాష్ట్రాలకు ఇచ్చే మొత్తం గ్రాంట్లలో 50 శాతంగా ఉన్నాయి. రాజస్థాన్, అస్సాం, హరియాణా, హిమాచల్‌ప్రదేశ్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో రెవెన్యూ ఆదాయం 80 నుండి 90 శాతం ఉండగా, ఆంధ్రప్రదేశ్, పంజాబ్ లలో రెవెన్యూ ఆదాయం 75 నుంచి 80 శాతం వరకు ఉంది. అత్యధికంగా రెవెన్యూ లోటు పశ్చిమ బెంగాల్ (15.76 శాతం) కలిగి ఉంది, తరువాత స్థానాల్లో కేరళ 15.28 శాతం, ఆంధ్రప్రదేశ్ 12.24 శాతం, హిమాచల్‌ప్రదేశ్ 10.88 శాతం వంటి రాష్ట్రాలు ఉన్నాయి. 10 రాష్ట్రాలు ఆర్థిక సంఘం మొత్తం గ్రాంట్లలో 94 శాతం పొందాయి. ఆరోగ్య, పంచాయతీ రాజ్, పట్టణ సంస్థలు, విపత్తు ప్రతిస్పందన నిధి వంటి విభాగాలకు రెవెన్యూ లోటు గ్రాంటు నుండి మంజూరు చేసిన మొత్తం రూ. 1,72,849 కోట్లు. 50 శాతం రెవెన్యూ గ్రాంట్ ఉండగా, అధికంగా పంచాయతీ రాజ్ శాఖకు 26 శాతం, పట్టణ స్థానిక సంస్థలకు 11 శాతం, విపత్తు నిధికి 10 శాతం గ్రాంటును కేంద్ర ప్రభుత్వం అందించింది.

# కాంగ్రెస్ ఎంపీ 'నెపోకిడ్' పోస్ట్

**ఇంటర్నెట్‌డెస్క్:** శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్ చవిచూసిన రాజకీయ అస్థిరతలపై కాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారీ చేసిన పోస్టు రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఆయన రాహుల్ గాంధీని ఉద్దేశించే పోస్టు పెట్టారని భాజపా సెటైర్ వేయగా.. కొంతమంది వ్యక్తుల ఆలోచనాశక్తిని పెంచాలని తాను కోరుకుంటున్నట్లు తివారీ కౌంటర్ ఇచ్చారు. ఇంతకీ ఏం జరిగిందంటే..? "2023లో శ్రీలంక, 2024లో బంగ్లాదేశ్, 2025లో నేపాల్‌లో ప్రభుత్వాలు కూలిపోయాయి. ఇప్పుడు ఫిలిప్పైన్స్‌లో ఫెర్డినాండ్ మార్కోస్ జూనియర్‌కు వ్యతిరేకంగా నిరసనలు జరుగుతున్నాయి. ప్రత్యేక అధికారాలు జెన్-ఎక్స్, వై, జీకు ఇక ఏమాత్రం ఆమోదయోగ్యం కావు" అని నెపోకిడ్స్ హ్యాష్‌ట్యాగ్‌ను జతచేశారు. అలాగే సవాళ్లు ఎదుర్కొంటున్న రాజవంశాల గురించి ప్రస్తావించారు. ఈ పోస్టుపై భాజపా వ్యంగ్యాస్త్రాలు గుప్పించింది. "కాంగ్రెస్ సీనియర్ నేత, అసమ్మతి గ్రూపు జీ-23 సభ్యుడైన మనీశ్ తివారీ.. భారత రాజకీయాల్లో తిరుగులేని నెపోకిడ్ రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకున్నారు. జెన్-జీ సంగతి పక్కనపెడితే.. పార్టీ సీనియర్ నేతలే రాహుల్ అనుసరిస్తోన్న తిరోగమన రాజకీయాల పట్ల విసిగిపోయారు" అని భాజపా నేత అమిత్ మాలవీయ ఎక్స్ వేదికగా స్పందించారు. అంతర్గతంగానే వ్యతిరేకత ఉందనే అర్థంలో రాసుకొచ్చారు.

**ప్రజాధనం.. మీ నేత విగ్రహాలకా?: సుప్రీంకోర్టు**

దీనిపై తివారీ కౌంటర్ ఇచ్చారు. "కొంతమంది ఆలోచనా శక్తి పెరగాలని నేను ఆ దేవుడిని కోరుకుంటున్నాను. దక్షిణ, తూర్పు ఆసియాలో జరుగుతున్న పరిణామాలు జాతీయ భద్రతా ప్రభావాలను కలిగి ఉన్నాయి. అవి ఎందుకు జరుగుతున్నాయో సరైన కోణంలో అర్థం చేసుకోవాలి" అని సూచించారు. ఇదిలాఉంటే.. కాంగ్రెస్‌కు సమర్థ నాయకత్వం కావాలని, సంస్థాగతంగా పునర్నిర్మాణం జరగాలని కొందరు సీనియర్ నేతలు పార్టీని బహిరంగంగానే విమర్శించిన సంగతి తెలిసిందే. ఆ నేతల గ్రూపును జీ-23గా పిలుస్తున్నారు.

## జీఎస్టీ సంస్కరణలు..
## వేడుకల తొలిరోజు 80వేల కార్ల విక్రయాలు



**న్యూ ఢిల్లీ :** కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణలు అమలులోకి తీసుకువచ్చింది. నవరాత్రి (ఈ నెల 22న) వేడుకల తొలిరోజున అమలులోకి రాగా.. ఆటో మొబైల్ రంగానికి భారీగా ఊతమిచ్చాయి. ఓ వైపు జీఎస్టీ సంస్కరణలు.. మరో వైపు నవరాత్రి వేడుకల ప్రారంభంతో దేశంలోని అన్ని కార్ల షోరూమ్‌లు వినియోగదారులతో కళకళలాడుతున్నాయి. వినియోగదారుల రద్దీ పెరగడంతో పలు కంపెనీలు సోమవారం రికార్డు స్థాయిలో అమ్మకాలు జరిపాయి. కేంద్రం జీఎస్టీ సంస్కరణల్లో భాగంగా చిన్న కార్లు, ఎస్‌యూవీలపై 28 నుంచి 18శాతానికి జీఎస్టీ తగ్గించిన విషయం తెలిసిందే. ఇది కొనుగోలుదారులను ఆకర్షించింది. భారత్‌లో అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి సోమవారం మాత్రమే 80వేల కంటే ఎక్కువగా ఎక్వైరీస్ రాగా.. దాదాపు 30వేల వాహనాలను డెలివరీ చేసింది. ఇక హ్యూందాయ్ సైతం 11వేల యూనిట్లు విక్రయించింది. కంపెనీలు జీఎస్టీ ప్రయోజనాన్ని వినియోగదారులకు అందిస్తుండడంతో వినియోగదారులు కార్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.మారుతి, హ్యూందాయ్ తదితర అనేక కంపెనీలు జీఎస్టీ తగ్గింపునకు తోడు అదనంగా డిస్కౌంట్స్‌ను ఇస్తున్నాయి. మారుతి వాహనాలపై రూ.1.29లక్షల వరకు భారీ డిస్కౌంట్స్ ఇస్తున్నది. మారుతి ఎస్-ప్రెస్సో కారు ధర రూ.1.29 లక్షలు తగ్గించి ప్రస్తుతం రూ.3.50 లక్షల ప్రారంభ ధరకు అమ్ముతున్నారు. మహీంద్రా బొలెరో, బొలెరో నియో రూ.2.56 లక్షల వరకు తగ్గాయి. టాటా పంచ్, కియా సైరోస్ కూడా రూ.1.6 లక్షల వరకు డిస్కౌంట్ ఇస్తున్నది. ఈ పండుగ సీజన్ ఆటోమొబైల్ కంపెనీలకు కీలక సమయం. ఎందుకంటే ఇది వారి వార్షిక అమ్మకాలు ఈ సమయంలో గణనీయంగా ఉంటాయి. గత కొన్ని నెలలుగా భారత ప్రయాణీకుల వాహన పరిశ్రమ బలహీనమైన అమ్మకాలతో ఇబ్బంది పడుతోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో అమ్మకాలు దాదాపుగా స్థిరంగా ఉన్నాయి. సంవత్సరం వారీగా వృద్ధి మొదట్లో 1-4శాతం ఉంటుందని అంచనా వేసింది. అయితే, జీఎస్టీ తగ్గింపు నేపథ్యంలో ఈ వృద్ధి రేటు 5నుంచి7శాతానికి చేరుకుంటుందని అంచనా. ఎస్అండ్‌పీ గ్లోబల్ మొబిలిటీ కూడా 2026కి భారతదేశంలో ప్రయాణీకుల వాహన పరిశ్రమకు దాని వృద్ధి అంచనాను 4.1శాతం నుంచి 8.5శాతానికి పెంచింది. ఆటోమొబైల్ రంగం త్వరలో మాంద్యం నుంచి బయటపడే అవకాశం ఉందని అంచనా వేసింది.

## విలవిలలాడుతున్న రూపాయి



**ముంబై :** అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ సరికొత్త రికార్డు కనిష్ఠానికి పడిపోయింది. మంగళవారం ఫారెక్స్ మార్కెట్‌లో రూపాయి మరో 18 పైసలు బలహీనపడి, మునుపెన్నడూ లేని విధంగా 88.50 వద్ద ముగిసింది. సోమవారం నాటి ముగింపు 88.32తో పోలిస్తే ఈ పతనం నమోదైంది. ఇది రూపాయికి ఆల్ టైమ్ రికార్డు కనిష్ఠ స్థాయి.విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐ) భారత ఈక్విటీ మార్కెట్ల నుంచి పెట్టుబడులను ఉపసంహరించుకొని, భారీగా డాలర్లను కొనుగోలు చేయడమే రూపాయి పతనానికి తక్షణ కారణంగా కనిపిస్తోంది. సోమవారం ఒక్కరోజే ఎఫ్‌పీఐలు రూ. 2,900 కోట్ల విలువైన షేర్లను విక్రయించారని ఫిన్‌రెక్స్ ట్రెజరీ అడ్వైజర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనిల్ కుమార్ భన్సాలీ తెలిపారు. దీంతో మార్కెట్‌లో డాలర్‌కు డిమాండ్ పెరిగి, రూపాయిపై తీవ్ర ఒత్తిడి నెలకొందని ఆయన వివరించారు.దీనికి తోడు, భారత వస్తువులపై అమెరికా సుంకాలు పెంచడం, హెచ్-1బీ వీసాలపై భారీగా ఫీజులు విధించడం వంటి అంశాలు కూడా రూపాయిపై దీర్ఘకాలికంగా ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయని నిపుణులు అంటున్నారు. మార్కెట్‌లో డాలర్ల సరఫరాదారుగా భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్‌బీఐ) ఉన్నప్పటికీ, కరెన్సీ పతనాన్ని అడ్డుకోవడానికి నేరుగా జోక్యం చేసుకోవడం పరిమితంగానే ఉందని భన్సాలీ పేర్కొన్నారు. ఈ వారం కొన్ని ఐపీవోల ద్వారా రూ. 7,500 కోట్లు మార్కెట్‌లోకి వచ్చినప్పటికీ, డాలర్ల కొనుగోళ్ల ముందు ఆ మొత్తం సరిపోలేదని ఆయన తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న వాణిజ్య విధాన అనిశ్చితి, రిస్క్ తీసుకోవడానికి ఇన్వెస్టర్లు వెనుకాడటం కూడా రూపాయి పతనానికి దోహదపడింది. అయితే, అక్టోబర్ 19న జరిగే సమావేశంలో అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను 0.25 శాతం తగ్గించే అవకాశం ఉందని షిన్హాన్ బ్యాంక్ ఇండియా ట్రెజరీ హెడ్ కునాల్ సోధానీ అంచనా వేశారు. ఈ ఏడాది సెప్టెంబర్ ఆరంభంలో డాలర్‌తో రూపాయి 88.44 వద్ద ముగిసి, అప్పటి రికార్డు కనిష్ఠాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ రికార్డును కూడా అధిగమించి మరింత బలహీనపడింది.

## త్వరలో వందే భారత్ స్లీపర్..!

**ఇంటర్నెట్ డెస్క్:** వందే భారత్ స్లీపర్ సర్వీసులకు సంబంధించి రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక విషయం వెల్లడించారు. ప్రస్తుతం ఒక రైలు దిల్లీలో సిద్ధంగా ఉందని, మరో రైలు అక్టోబర్ 15 నాటికి సిద్ధమవుతుందన్నారు. అది వచ్చిన వెంటనే రెండు కలిపి ప్రారంభిస్తామన్నారు. దిల్లీలో విలేకరులతో మాట్లాడిన ఆయన.. రైల్వే శాఖ గత పదేళ్లలో చేపట్టిన పలు కీలక ప్రాజెక్టుల వివరాలను వెల్లడించారు. ఇక వందే భారత్ స్లీపర్ విషయానికొస్తే.. రెగ్యులర్ సర్వీసులు కొనసాగించాలంటే కనీసం రెండు రైళ్లు అవసరమని, అందుకే మరో దానికోసం వేచి చూస్తున్నామన్నారు. ఆ తర్వాతే ఏ మార్గంలో నడపాలనేది నిర్ణయిస్తామన్నారు. అయితే, బిహార్‌లో మరికొన్ని రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో తొలి వందే భారత్ స్లీపర్ రైలు దిల్లీ నుంచి పట్నా మధ్య ప్రారంభించే అవకాశం ఉందనే ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి.

## కోర్టులేమైనా డబ్బు రికవరీ ఏజెంట్లా?




**ఇంటర్నెట్‌డెస్క్:** కోర్టులు డబ్బులు రికవరీ చేసే ఏజెంట్లు కాదని సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది సివిల్ వివాదాలను క్రిమినల్ కేసులుగా మార్చే ధోరణిపై అసహనం వ్యక్తంచేసింది. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఓ కేసును విచారిస్తూ ఈవిధంగా స్పందించింది. డబ్బు రికవరీ వంటి సివిల్ వివాదంలో అరెస్ట్‌ను ఒక సాధనంగా ఉపయోగించకూ డదని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఆ వివాదంలో కిడ్నాప్ అభియోగాలు మోపడంపై ఆందోళన వ్యక్తంచేసింది. క్రిమినల్ చట్టాన్ని దుర్వినియోగం చేస్తోన్న ట్రెండ్‌ను ఇది ప్రతిబింబిస్తోందని వ్యాఖ్యానించింది. జస్టిస్ డెలివరీ సిస్టమ్‌కు ఈ కేసు తీవ్ర ముప్పు అని పేర్కొంది. "బకాయిల మొత్తాన్ని వసూలుచేయడానికి కోర్టులేమీ రికవరీ ఏజెంట్లు కావు. న్యాయవ్యవస్థ దుర్వినియోగాన్ని అనుమతించబోం" అని తేల్చిచెప్పింది. అరెస్టులు చేసే ముందు తమవద్దకు వచ్చిన కేసు క్రిమినలా..?సివిలా..? అని పోలీసులు సరిగా పరిశీలించాలని సూచించింది. ఇలాంటి కేసులు పోలీసుల్ని క్లిష్ట పరిస్థితుల్లోకి నెట్టివేస్తాయని ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం తరఫున హాజరైన అడిషనల్ సొలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్ అంగీకరించారు. కొన్ని సందర్భాల్లో అలాంటి గందరగోళం ఉంటుందన్న సుప్రీం ధర్మాసనం.. సివిల్ వివాదాల్లో వేధింపుల సాధనంగా క్రిమినల్ చట్టాలను ఉపయోగించకుండా నిరోధించేందుకు తెలివిగా వ్యవహరించాలని సూచించింది.

# తెలంగాణ జాగృతి భవిష్యత్ ను సింగరేణి కార్మికులు నిర్ణయించాలి







**శ్రీరాంపూర్ లో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**
**సింగరేణి కార్మికులు,మహిళలతో కలిసి బతుకమ్మ పేర్చిన కవిత..**
**సింగరేణి సంస్థ సాధించిన నికర లాభాలపై బోనస్ ప్రకటించాలి..**
**కాంగ్రెస్ ప్రభుత్వ చర్యల కారణంగా ఒక్కో కార్మికుడికి లక్ష నష్టం..**
**సింగరేణిని నష్టాల బాట పట్టించి దివాళా తీయించే కుట్ర..**
**సంస్థకు ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.42 వేల కోట్లు వెంటనే చెల్లించాలి..**
**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**

**మంచిర్యాల,సెప్టెంబర్23(సూర్యరేఖ)**నా ఒక్కదాని కోసం ఎటువంటి నిర్ణయం తీసుకోనని, సింగరేణి అంటే నాకెంత ప్రాణమో మీకు తెలుసని, అందరితో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని జాగృతి భవిష్యత్ కార్యాచరణ ఏంటన్నది సింగరేణి కార్మికులు నిర్ణయించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.బతుకమ్మ వేడుకల్లో భాగంగా మంగళవారం మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ కు వచ్చిన కవిత సింగరేణి కార్మికులు మహిళలతో కలిసి బతుకమ్మను పేర్చి వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...సింగరేణి సంస్థ సాధించిన నికర లాభాల్లో వాటా ఇవ్వకుండా, అభివృద్ధి పేరిట వేల కోట్ల నిధులు మినహాయించి అంకెల గారడీ చేసి 30శాతం లాభాలను మాత్రమే కార్మికులకు పంచడం పట్ల ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాకముందు నుంచి సింగరేణి కార్మికుల కోసం పోరాడుతున్నానని,మనకు కరువులో అన్నం పెట్టింది సింగరేణి అని గుర్తు చేశారు. ఆంధ్ర పాలనలో మనకు ఉద్యోగాలంటే సింగరేణి ద్వారా వచ్చినవేనని,తెలంగాణ వచ్చాక డిపెండెంట్ ఉద్యోగాలను మళ్లీ సాధించుకున్నామని అన్నారు. సింగరేణి సంస్థకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 42 వేల కోట్ల బకాయిలు పెట్టిందని,సింగరేణిలో గనులను తెరవాల్సి ఉన్నప్పటికీ వాటిని పట్టించుకోకుండా కర్ణాటకలో ఒక గని,మరోచోట రాగి గనిని తీసుకున్నారని వాటిని తవ్వేందుకు డబ్బులు లేవంటూ ఎల్ఐసీని రూ.3 వేల కోట్లు అప్పు అడుగుతున్నారని,పద్ధతి ప్రకారం సింగరేణి సంస్థను దివాళా తీయించే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. సింగరేణికి ఇవ్వాల్సిన బకాయిలను ప్రభుత్వం చెల్లించాలని కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి తగ్గించుకున్నప్పుడే అభివృద్ధి పనులు చేసే అవకాశం ఉంటుందని హితవు పలికారు. ముఖ్యమంత్రి చర్య కారణంగా ఒక్కో కార్మికుడికి లక్ష రూపాయల నష్టం జరుగుతోందని,మొత్తం గ్రాస్ లాభాల మీద కార్మికులకు బోనస్ ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు.సింగరేణి విషయంలో రాజకీయం జోక్యం ఉండొద్దని కార్మికులు కోరుతున్నారని,కార్మికులను కాపాడుకుంటే సింగరేణి సంస్థకు భవిష్యత్తు ఉంటుందని అన్నారు.అలాగే సింగరేణి కోల్ బెల్ట్ మొత్తం కాంగ్రెస్ నాయకులే గెలిచారని కార్మికులకు మంచి చేయకపోగా రౌడీయిజం చేస్తున్నారని, తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారని సరైన సమయంలో కాంగ్రెస్ కు కచ్చితంగా బుద్ధి చెబుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళలు, సింగరేణి కార్మికులు,జాగృతి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్ఐఆర్డీపీఆర్ లో సోషల్ మీడియా,ఉత్తమ పద్ధతుల డాక్యుమెంటేషన్‌పై జాతీయ రైట్‌షాప్



**రాజేంద్రనగర్,సెప్టెంబర్23(సూర్యేరేఖ)** భారత ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖకు చెందిన భూవనరుల శాఖ (డీఓఎల్ఆర్),నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీ రాజ్ (ఎన్ఐఆర్డీపీఆర్) సహకారంతో రెండు రోజుల పాటు ఇన్‌స్టిట్యూట్ హైదరాబాద్ క్యాంపస్‌లో 'నేషనల్ రైట్‌షాప్ ఆన్ ది ఎఫెక్టివ్ యూజ్ ఆఫ్ సోషల్ మీడియా అండ్ డాక్యుమెంటేషన్ ఆఫ్ బెస్ట్ ప్రాక్టీసెస్ ఇన్ వాటర్‌షెడ్ ప్రోగ్రామ్స్'ను నిర్వహిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోని ఒంగోలులోని ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి ఇచ్చిన ముఖ్య ప్రసంగంతో వర్క్‌షాప్ ప్రారంభమైంది.వాటర్‌షెడ్ కార్యక్రమాల ద్వారా సృష్టించబడిన ఆస్తులను నిర్వహించడానికిాంతం చేసుకోవడానికి సమాజం ప్రమేయం గురించి ఆయన చర్చించారు.పీఎంకేఎస్‌కేవై2.0 ప్రధాన లక్ష్యం పేదరికాన్ని తగ్గించడం వ్యవసాయ వ్యవసాయేతర జీవనోపాధిని సృష్టించడం బీ అందువల్ల వాటర్‌షెడ్ కార్యక్రమాల వివిధ దశలు దశలలో కమ్యూనికేషన్ దృక్కోణాలు భిన్నంగా ఉంటాయి.ప్రతి దశకు,లక్ష్య ప్రేక్షకుల అవసరాల పై ఆధారపడిన కమ్యూనికేషన్ అంశాలు వాటర్‌షెడ్ కార్యక్రమం యోజనాలను ఉపయోగించుకోవడానికి సోషల్ మీడియాను ఉపయోగించడం,ఈ సమయంలో అవసరం. అందువల్ల ఈ వర్క్‌షాప్ సోషల్ మీడియాను ఎలా ఉపయోగించాలో సృజనాత్మక,సాంకేతిక పరిజ్ఞానాన్ని పంచుకోవడం లక్ష్యంగా పెట్టుకుంది. ఎన్ఐఆర్డీపీఆర్ అధ్యాపకులు డాక్టర్ సురేష్ బాబు,డాక్టర్ కృష్ణ లోహి దాస్,డాక్టర్ వాణిశ్రీ జోసెఫ్ ప్రారంభ సెషన్‌లో పాల్గొన్నారు. వర్షాధార,క్షీణించిన ప్రాంతాలలో సహజ వనరుల స్థిరమైన నిర్వహణను ప్రోత్సహించడానికి 2021లో ప్రారంభించబడిన ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన ,వాటర్‌షెడ్ అభివృద్ధి భాగం కింద ఈ చొరవ స్తుంది.2026 నాటికి దాదాపు 50 లక్షల హెక్టార్లను కవర్ చేసే లక్ష్యంతో,నీటి లభ్యతను పెంచడంలో,నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో స్థిరమైన గ్రామీణ జీవనోపాధిని సృష్టించడంలో కీలక పాత్ర పోషిస్తోంది.క్షేత్ర స్థాయి ఆవిష్కరణలు ప్రభావవంతమైన కమ్యూనికేషన్ మధ్య అంతరాన్ని తగ్గించడం ఈ రైట్‌షాప్ లక్ష్యం. భారతదేశం అంతటా అనేక వాటర్‌షెడ్ చొరవలు స్ఫూర్తిదాయకమైన కమ్యూనిటీ నేతృత్వంలోని పరిష్కారాలు, వినూత్న పద్ధతులను ఉత్పత్తి చేశాయి. యినప్పటికీ ఇవి తరచుగా నమోదు చేయబడకుండా,స్థానిక సందర్భాలకు పరిమితం చేయబడ్డాయి.వాటర్‌షెడ్ నిపుణులు,కమ్యూనిటీ ఆధారిత సంస్థలకు ఈ కథలను సంగ్రహించడానికి,పంచుకోవడానికి నైపుణ్యాలను అందించడం ద్వారా విజయవంతమైన నమూనాల విస్తృత గుర్తింపు,ప్రతిరూపం మరియు స్కేలింగ్‌ను నిర్ధారించాలని కార్యక్రమం ఆశిస్తోంది.రెండు రోజుల పాటు,సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు డిజిటల్ స్టోరీ టెల్లింగ్ అట్టడుగు స్థాయి ఆవిష్కరణలను ఎలా విస్తరించగలవో పాల్గొనేవారు అన్వేషిస్తారు.వాటర్‌షెడ్ ప్రాజెక్టుల కోసం డాక్యుమెంటేషన్,సోషల్ మీడియా వాడకం పై సమగ్ర శిక్షణా మాడ్యూల్‌ను రూపొందించడానికి కూడా వారు కలిసి పని చేస్తారు.ఈ మాడ్యూల్ క్షేత్ర స్థాయి సిబ్బంది ఎన్జీవోలు, సాంకేతిక నిపుణులకు మార్గదర్శకంగా పనిచేస్తుంది,కేస్ స్టడీలను డాక్యుమెంట్ చేయడం దృశ్య కథనాలను సృష్టించడం కమ్యూనిటీలు విధాన రూపకర్తలతో ప్రతిధ్వనించే సోషల్ మీడియా ప్రచారాలను నిర్వహించడంపై ఆచరణాత్మక జ్ఞానాన్ని అందిస్తుంది.రైట్‌షాప్ ముగిసే సమయానికి సిద్ధాంతం ప్రదర్శనలు ఆచరణాత్మక వ్యాయామాలను కలిపి ఐదు రోజుల ముసాయిదా శిక్షణా పాఠ్యాంశాలను అభివృద్ధి చేస్తారు.పాల్గొనేవారు కేస్ స్టడీస్,ఫోటో స్టోరీలు వీడియోల కోసం సిద్ధంగా ఉన్న టెంప్లేట్‌లను కూడా సిద్ధం చేస్తారని వెల్లడించారు.

# రాజేంద్రనగర్ హైదర్ గూడలోని శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయంలో ఘనంగా పూజలు





**రాజేంద్రనగర్,సెప్టెంబర్23(సూర్యేరేఖ)**అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ హైదర్ గూడలోని శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయం నిర్వాహకులు తెలిపారు. మంగళవారం ఆలయంలో దేవీ నవరాత్రుల సందర్భంగా రెండవ రోజు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హోమంతో పాటు అన్నదాన కార్యక్రమం,పూజా కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం కన్నా ఈ సంవత్సరం ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకొని అన్నదాన కార్యక్రమం ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో బాలసుబ్రహ్మణ్యం దంపతులు, శ్రీకాంత్ దంపతులు చిట్టిగారి నరేందర్,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి,ఎమ్మెల్సీ డాక్టర్ పి.మహేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్,సెప్టెంబర్23(సూర్యరేఖ)** శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు నిరాడంబరంగా జరిగాయి.మహేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు సందేశాన్ని పంపించారు. ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డంప్రసాద్ కుమార్,మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తోపాటు రంగారెడ్డి,మేడ్చల్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి,సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యేలు టి.ప్రకాష్ గౌడ్,కాలే యాదయ్య,, రామ్మోహన్ రెడ్డి,చేవెళ్ల మాజీ ఎమ్మెల్యేలు కేఎస్. రత్నంతో పాటు వివిధ నియోజకవర్గాల ఇన్చార్జీలు రామ్మోహన్ గౌడ్,వజ్రేష్ యాదవ్,బండి రమేష్, పరమేశ్వర్ రెడ్డి,మాజీ జడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి,సిరి సతీష్ రెడ్డి,తదితరులు మహేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.తిరుపతికి చెందిన వేద పండితులు మహేందర్ రెడ్డి,సునీతమ్మ దంపతులకు శ్రీవెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని ఆశీర్వచనాలు చేశారు.

## సామాజిక సేవ చేస్తూ..పలువురికి ఆదర్శంగా నిలుస్తూ..



**మందమర్రి,సెప్టెంబర్23(సూర్యరేఖ)**విధి నిర్వహణలో రెవెన్యూ పరిపాలన వ్యవహారాలు చూసుకుంటూ,ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తూ ప్రజల సంక్షేమంతో పాటు మరోవైపు సామాజిక సేవా కార్యక్రమాల్లో మందమర్రి మండల తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ చురుగ్గా పాల్గొంటున్నారు.దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని వివిధ రెవెన్యూ పనుల నిమిత్తం సుదూర ప్రాంతాల నుండి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన ప్రజలకు తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ ప్రజలకు స్వయంగా అల్పాహారం పంపిణీ చేశారు. మందమర్రిలో తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ అంకితభావంతో నిబద్ధతో విధులు నిర్వహిస్తూనే మరోవైపు పలు సేవ కార్యక్రమాల్లో స్వయంగా పాల్గొని తన వంతు సాయం చేస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నారు.వీలును బట్టి అల్పాహారం, అన్నదానాల తో పాటు వేసవి కాలంలో మజ్జిగ, అంబలి,సోడా,షర్బత్ ఇలా రోజుకు ఒక వెరైటీతో ప్రజలకు కడుపు నింపి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మండల ప్రజలతో మమేకమవుతున్నారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ... మండలంలోని పలు గ్రామాల నుండి ప్రజలు తమ రెవెన్యూ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలు ఆకలితో బాధపడకూడదనే ఉద్దేశ్యంతో ప్రజలకు అల్పాహారం పంపిణీ చేశానని తెలిపారు.ఈ సందర్భంగా కార్యాలయానికి వచ్చే ప్రజలకు అల్పాహారం పంపిణీ చేయడం పట్ల పలువురు రాజకీయ నాయకులు మండల ప్రజలు తహసిల్దార్ ను ప్రశంసలు కురిపిస్తున్నారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాథోడ్ గణపతి కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సొత్కు సుదర్శన్, పెంచాలా రాయలింగు,కొట్టే సంపత్,ఎగుడ రాయమల్లు, రాచకొండ కమల మనోహర్ రావు,కార్యాలయం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మాటల్లోనే ప్రజాపాలన.. చేతల్లో రాజరికపు పాలన

**రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ సీనియర్ నేత క్యామ మల్లేశ్ తీవ్రస్థాయిలో విమర్శలు**

**హైదరాబాద్ :** రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ సీనియర్ నేత క్యామ మల్లేశ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మాటల్లోనే ప్రజాపాలన.. చేతల్లో రాజరికపు పాలన నడుస్తోందని మల్లేశ్ ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో క్యామ మల్లేశ్ మీడియాతో మాట్లాడారు.ప్రజాస్వామ్యంలో అన్ని వ్యవస్థలు పరిపాలన చేస్తేనే ప్రభుత్వం ఉంటుంది. రాష్ట్రంలో స్థానికసంస్థల గడువు ముగిసినా ఎన్నికలు పెట్టలేదు. అడవిబిడ్డ సీతక్క పంచాయతీ రాజ్ శాఖామంత్రిగా ఉన్నారు. 20 నెలలు నుంచి ఎన్నికలు పెట్టలేని అసమర్థ స్థితిలో సీతక్క ఉన్నారు. మంత్రి పదవికి సీతక్క రాజీనామా చేయాలి అని మల్లేశ్ డిమాండ్ చేశారు.ఎంపీటీసీ, జడ్పీటీసీ పదవీకాలం ముగిసింది. ఎన్నికలు పెట్టకుండా రేవంత్ రెడ్డి సామంతరాజులను నియమిస్తారా. ప్రభుత్వంలో అసమర్థ మంత్రులుగా ఉండి ఏం చేస్తారు?? గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. మంత్రులు, ఎమ్మెల్యేలు దోచుకోవడం, దాచుకోవడానికి పరిమితం అయ్యారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నచోట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిలకు ప్రోటోకాల్ ఇస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు తప్పదు అని క్యామ మల్లేశ్ హెచ్చరించారు.తుమ్మల నాగేశ్వరరావు క్యాబినెట్‌లో సీనియర్ మంత్రి. నలుగురు ముఖ్యమంత్రుల దగ్గర మంత్రిగా తుమ్మల వున్నారు. తుమ్మల నాగేశ్వరరావు ఒక్క బీజేపీలోనే చేరలేదు. సహకార సంఘాలకు ఆరు నెలల పదవీకాలం పొడిగించారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన సింగిల్ విండో ఛైర్మన్‌ను రద్దు చేసి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారు. తుమ్మల నాగేశ్వరరావుకు మేము సలహాలు ఇచ్చే స్థితిలో లేము. హైకోర్టుకు వెళ్తే పాతవారిని చైర్మన్లుగా కొనసాగించాలని తీర్పు ఇచ్చింది. నిజంగా మీరు మొగోళ్ళు అయితే ఎన్నికలు పెట్టండి. క్యాబినెట్‌లో ఉన్న కొంతమంది మంత్రులు నాకు తెలియదు అని మల్లేశ్ ఎద్దేవా చేశారు.సర్పంచుల్లో 51.5 శాతం బీసీలు వున్నారు. ఎంపీటీల్లో 50.5 శాతం బీసీలు వున్నారు. రిజర్వేషన్ల పేరుతో ఎన్నికలు పెట్టకుండా రేవంత్ రెడ్డి తప్పించుకుంటున్నారు. ఓడిపోతామనే భయంతో ఎన్నికలు పెట్టడం లేదు. ఎన్నికలు నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల తీర్పు కోరాలి అని క్యామ మల్లేశ్ సూచించారు.

## యువకుడితో గడిపి..అంతలోనే...

**హైదరాబాద్ :** వివాహేతర సంబంధాలు ప్రాణాలు తీస్తున్నాయి. కుటుంబాలను రోడ్డుకు ఈడ్చుతాయి. కొన్నిసార్లు హత్యలకు సైతం వెనుకాడటం లేదు. యువకుడితో వివాహేతర సంబంధం పెట్టుకున్న ఓ మహిళ అనుకోకుండా ఆత్మహత్య చేసుకుంది. వివాహిత ఉరేసుకుంటున్నది తన ఇంట్లో కావడంతో చుట్టుపక్కల వారిని సాయం అడగలేకపోయాడు. జాప్యం జరగడంతో వివాహిత ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటన హైదరాబాద్ లోని నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సెప్టెంబర్ 21న జరిగింది.నాగోల్ ఇన్‌స్పెక్టర్ మక్బూల్ జానీ తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా రెడ్యాలకి చెందిన 38 ఏళ్ల మహిళకు వివాహమై, ఒక కుమారుడు ఉన్నాడు. ఆమె ఇంటి సమీపంలోని నాగోలులోని అంధుల కాలనీలో బానోత్ అనిల్ నాయక్ (24)తో ఆమెకు పరిచయం ఉంది.

# గాలిని కలుషితం చేస్తున్న సీసంబట్టి పరిశ్రమలు







యంజల అర్జున్ జల్ పల్లి ప్రాంత నివాసి..



బి.వెంకట్రామ్,జల్ పల్లి మున్సిపల్ కమిషనర్..

**రసాయనాల పొగతో జల్ పల్లి ప్రాంతానికి ప్రమాదం..**
**సీసం బట్టి పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు..**


**జల్ పల్లి,సెప్టెంబర్23(సూర్యరేఖ)** ప్రజలు తినే ఆహారం కలుషితం,త్రాగే నీరు కలుషితం, ఇలా అన్ని కలుషితమైతే మానవ ఆరోగ్యానికి తీవ్ర ముప్పు కలుగుతుంది.దీంతోపాటు కొంతమంది స్వచ్ఛమైన గాలిని కూడా కలుషితం చేస్తూ, పర్యావరణానికి హాని కలిగిస్తూ,స్థానికంగా ఉన్న ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు. జల్ పల్లి మున్సిపల్ ప్రాంతంలో వివిధ కంపెనీలకు చెందిన పరిశ్రమలు ఉన్నాయి. అందులో కొన్ని ప్రజలకు ఉపయోగకరంగా నడుస్తున్న,మరికొన్ని ఇతర వినియోగాల కోసం నడుస్తున్నాయి.అలాగే కొన్ని పరిశ్రమలు ప్రజల ప్రాణాలతో చెలగాటం కూడా ఆడుతున్నాయి. అలాంటి వాటిలో బ్యాటరీ పరిశ్రమలు,సీసం బట్టి పరిశ్రమలు.వీటి ద్వారా వెలువడే రసాయనిక వ్యర్థాలతో కూడిన పొగ గాలిలో కలిసి పర్యావరణానికి ఎంతో హాని కలిగిస్తున్నాయి.ఈ పరిశ్రమల ద్వారా వచ్చే కలుషితమైన వాయువు స్థానిక ప్రజలకు శ్వాస కోస సమస్యలతో పాటు గుండె జబ్బు లాంటి ప్రమాదకరమైన రోగాలకు ఆహ్వానం పలుకుతున్నాయి.జల్ పల్లి చుట్టూ వెలసిన ఇలాంటి పరిశ్రమలకు అనుమతులు ఉండవు,అడిగే వారు ఉండరు.ఇంకేమి వారు ఆడిందే ఆట పాడిందే పాట. ప్రజల ప్రాణాలంటే వారికేమవసరం అన్నట్టుగా వ్యవహరించడం గమన్వారం.వారికి కొంతమంది నాయకులు అధికారులు సైతం అండగా ఉన్నారనే విమర్శలు కూడా ఉన్నాయి.ఈ బ్యాటరీ, సీసంబట్టీలు లిథియం,యాసిడ్, సీసంను కరిగించి ఇతర ఉత్పత్తులకు ఉపయోగిస్తారు.ఇలాంటి పరిశ్రమల ద్వారా విషపూరిత వ్యర్థ జలాలు,ఘన వ్యర్థాలతో పాటు గాలిలోకి సల్ఫర్ డయాక్సైడ్ వంటి అస్థిర సమ్మేళనాల రూపంలో వ్యర్థాలను ఉత్పత్తి చేసి,ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తాయి.దీని కారణంగా వృద్ధులు,చిన్నారులు సైతం వారికి తెలియకుండానే శ్వాస కోస సమస్యలతో బాధపడుతున్నారు.ప్రజలకు హాని కలిగిస్తున్న ఇలాంటి పరిశ్రమలపై మున్సిపల్ అధికారులు ప్రత్యేక చొరవ చూపి వెంటనే అక్కడి నుండి సీసం బట్టి, బ్యాటరీ పరిశ్రమలను తొలగించే విధంగా కృషి చేయాలని జల్ పల్లి ప్రజలు కోరుతున్నారు. అక్రమంగా కొనసాగిస్తున్న సీసంబట్టి,బ్యాటరీ పరిశ్రమలపై చర్యలు తీసుకుంటాం..బి.వెంకట్రామ్,జల్ పల్లి మున్సిపల్ కమిషనర్.జల్ పల్లి మున్సిపాలిటీ స్వచ్ఛధనానికి, పర్యావరణానికి హాని కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు.స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే మున్సిపల్ అధికారుల లక్ష్యం..జల్ పల్లి ప్రాంత ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు..కాలుష్యం వెదజల్లే పరిశ్రమలతో జల్ పల్లి ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పరిశ్రమల పేరుతో సీసంబట్టిలు,బ్యాటరీ రీసైక్లింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని,రసాయనిక వ్యర్థాలను విడుదల చేస్తున్నారు.దీంతో జల్ పల్లి ప్రాంత ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు. ఇలాంటి పరిశ్రమలపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం..యంజల అర్జున్ జల్ పల్లి ప్రాంత నివాసి..

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం





**గత ప్రభుత్వ హయాంలో కంటే రెట్టింపు సీఎంఆర్ఎఫ్ చెక్కులు..**
**అధికారంలో లేకున్నా ప్రజాసేవనే నా లక్ష్యం..**
**నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి**



**కొల్చారం,సెప్టెంబర్23(సూర్యరేఖ)**కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం..సీఎం రేవంత్ రెడ్డి పేదల విద్య,వైద్యానికి పెద్దపీట వేసి ప్రజా పాలన అందిస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. మెదక్ జిల్లాలోని మండల కేంద్రమైన కొల్చారంతో పాటు రంగంపేట గ్రామాలలో మంగళవారం పర్యటించారు.ఈ సందర్భంగా పలువురు బాధితులకు సుమారు మూడు లక్షల సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు.అనంతరం ఆయన సొంత నిధులతో మాతృదేవోభతకం కింద గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లు అందజేశారు.ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ...తాను ఎమ్మెల్యేగా గెలవకున్నా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తున్నానన్నారు.ఎన్నికల హామీలో ఊరు ఊరు తిరిగి ప్రజల సమస్యలు,కష్టాలు తెలుసుకున్నానని తెలిపారు.సీఎంఆర్ఎఫ్ పథకం, ఎల్ వోసిలు ఇప్పించడంలో పారదర్శకంగా, సులభతరంగా వ్యవహరిస్తున్నామన్నారు.గత ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో సులభతరంగా ఆరోగ్య సేవలు అందుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సావిత్రిరెడ్డి,తాజా మాజీ వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి రంగంపేట సొసైటీ డైరెక్టర్ ప్రవీణ్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహేశ్వర్ రెడ్డి,గజిని వెంకట్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ మన్నె శీను,బండి సుజాత రమేష్‌శేఖర్ గోవర్ధన్ విట్టల్ గౌడ్,అక్రమ్,శ్రీశైలం గజినీ వెంకట్ గౌడ్,పోతిరెడ్డిపల్లి శేఖర్ రెడ్డి లంబాడి రూపుల,బండి మల్లేశా,పైతర భూమయ్య కొమ్ముల రవీందర్ గౌడ్,వైద్య సిబ్బంది మజీదాబేగం,ఆశ వర్కర్లు కవిత,రాణి,తదితరులు పాల్గొన్నారు

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తులు రిమాండ్..




**ముస్తాబాద్,సెప్టెంబర్24(సూర్యరేఖ)** అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన ఘటన నరసిముల తండా లో చోటు చేసుకుంది.ఎస్సై గణేష్ తెలిపిన వివరాల ప్రకారం... నర్సింల తండాకు చెందిన రమవత్ నవీన్,ప్రవీణ్,లు మంగళవారం ఉదయం అక్రమంగా ఇసుకను రెండు ట్రాక్టర్లలో నింపుకొని తెర్లుమద్ది గ్రామ శివారులోని నక్కవాగు నుండి తరలిస్తుండగా పోలీసులు వారిని పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్లు వివరాలు వెల్లడించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన మండల తహసిల్దార్ రజనీకుమారి



**రామయంపేట,సెప్టెంబర్22(సూర్యరేఖ)**రామాయంపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల తహసిల్దార్ రజనీకుమారి మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన దాదాపు10 మంది మదర్సాకు చెందిన విద్యార్థులు బీహార్ నివాసితులందరూ గత సోమవారం రాత్రి 3 గంటలకు ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురై రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారని తెలిపారు.మిగతా 25 మంది మదర్సాలో ఆరోగ్యంగానే ఉన్నారని పేర్కొన్నారు.అస్వస్థత గురైన వారిలో ఇద్దరు మాత్రమే అబ్జర్వేషన్ లో వైద్యులు ఉంచారని తెలిపారు.మిగతా వారి పరిస్థితి నిలకడగా ఆరోగ్యంగానే ఉందని తెలిపారు.అబ్జర్వేషన్ లో ఉన్న ఇద్దరికీ మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. రెసిడెన్షియల్ హాస్టళ్లలో హొటలలో రెస్టారెంట్లలో ఆహార నియమాల విషయంలో వంట గధులు తప్పకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు.ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అపరిశుభ్రంగా ఉన్నట్లయితే ఆ యాజమాన్యాలపై తగు చర్యలు తీసుకుంటామని తెలియపరచారు.

## మాజీ మంత్రి,ఎమ్మెల్సీ డాక్టర్ పి.మహేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్ మనము,సెప్టెంబర్23(సూర్యరేఖ)**శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు నిరాడంబరంగా జరిగాయి.మహేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు సందేశాన్ని పంపించారు. ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డంప్రసాద్ కుమార్,మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తోపాటు రంగారెడ్డి,మేడ్చల్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి,సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యేలు టి.ప్రకాష్ గౌడ్,కాలే యాదయ్య,, రామ్మోహన్ రెడ్డి,చేవెళ్ల మాజీ ఎమ్మెల్యేలు కేఎస్. రత్నంతో పాటు వివిధ నియోజకవర్గాల ఇన్చార్జీలు రామ్మోహన్ గౌడ్ వజ్రేష్ యాదవ్,బండి రమేష్, పరమేశ్వర్ రెడ్డి,మాజీ జడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి,సిరి సతీష్ రెడ్డి,తదితరులు మహేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.తిరుపతికి చెందిన వేద పండితులు మహేందర్ రెడ్డి,సునీతమ్మ దంపతులకు శ్రీవెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని ఆశీర్వచనాలు చేశారు.

# హిందూ పండుగలకు కొబ్బరికాయ ధరలకు రెక్కలు వచ్చాయి

**భక్తి దోపిడీకి గురికాకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చూడాలి..**
**నవరతన్ ఇండోరియా**





**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్23(సూర్యరేఖ)** సాంప్రదాయం ప్రకారం మనం నిర్వహించే శుభ కార్యాలన్నింటిలో కొబ్బరికాయకు ప్రధమ తాంబూలం అన్నది అందరికీ తెలిసిన విషయమే.. అంతటి ప్రాధాన్యత సంతరించుకున్న కొబ్బరికాయ ధర హిందూ పండుగల వేళ కొబ్బరికాయ ధరలకు రెక్కలు వచ్చి కొండెక్కి కూర్చోవడం భక్తులకు ఇది ఒకింత ఇబ్బందికరమే అని శ్రీపరశురామ్ సేవా మండలి వ్యవస్థాపక అధ్యక్షులు,ఆధ్యాత్మికవేత్త నవరతన్ ఇండోరియా ఆందోళన వ్యక్తం చేశారు.కార్వాన్ టప్పాచబుత్ర మహాలక్ష్మినగర్ ప్రాంతంలో రేపాటు చేసిన సమావేశంలో నవరతన్ ఇండోరియా మాట్లాడుతూ...నిన్న మొన్నటి దాకా రూ.20,25లకు లభ్యమైన కొబ్బరికాయ నేడు రూ.40,50లకు చేరి భక్తునికి భగవంతునికి మధ్యగల అనుబంధానికి సవాల్ విసురుతున్న పరిస్థితి నెలకొందన్నారు.మరి కొబ్బరికాయ ధరలెందుకు ఆకాశాన్ని అంటడం భక్తులను భయపెడుతున్నాయి.దీనికి సమర్ధనీయమైన కారణమేదైనా ఉన్నదా.? లేక కొబ్బరి మార్కెట్టును కబళించి చేతుల్లోకి తీసుకున్న కొందరు మధ్యదళారుల దోపిడీ పథకమా.?ఈ మధ్య ఎక్కడా కొబ్బరి పంటకు నష్టం వాటిల్లిన కథనాలు లేవు.మరి ఈ అదుపు లేని కొబ్బరికాయ ధరల పెరుగుదల దేనికి నిదర్శనం.?ప్రజల భక్తి భావజాలంపై ప్రయోగించిన అక్రమ లాభార్జన అస్త్రంగా పరిగణించాలని ప్రశ్నించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే మధ్య దళారుల అన్యాయపు లాభార్జన పథకాలను పసిగట్టి, నిరోధించి,వారి ఆటలు కట్టించి కొబ్బరికాయ ధరల అకారణ,అసంబద్ధ పెరుగుదలను అరికట్టి ఇతర నిత్యావసర వస్తువులు లాగా కొబ్బరి కాయను కూడా సామాన్యులకు అందుబాటులో ఉంచడానికి తగుచర్యలు గైకొని భక్తి దోపిడీకి గురికాకుండా చూడాలని కోరుతున్నామన్నారు.

## గత యాసంగి వరి ధాన్యం బోనస్ డబ్బులు ఇప్పించండి..

**రైతులు వ్యవసాయశాఖ అధికారికి వినతి పత్రం..**



**నారాయణపేట,సెప్టెంబర్23(సూర్యరేఖ)**నారాయణపేట జిల్లా ఊట్కూరు మండలంలోని రైతు లందరూ గత సంవత్సరంలో యాసంగి పంట వరి ధ్యానం ప్రభుత్వానికి అమ్మడం జరిగిందని,రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వరి ధాన్యానికి మద్దతు ధర సాటుగా క్వింటాలకు రూ.500 బోనస్ డబ్బులు చెల్లిస్తామని తెలిపి,ధాన్యానికి డబ్బులు వేశారు.కానీ బోనస్ డబ్బులు ఇప్పటివరకు చెల్లించ లేదని,ప్రభుత్వం నుండి రైతులకు వరిధాన్యం బోనస్ డబ్బులు వెంటనే రైతుల ఖాతాలో వేయగలరని ఊట్కూరు మండల వ్యవ సాయశాఖ అధికారికి రైతులు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమం లో వెంకట్ రెడ్డి,బి.అశోక్,వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## నేడు ఉషోదయకాలనీలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్..

**దేవర వంశీ**



**నాంపల్లి,హైద్రాబాద్, సెప్టెంబర్23 (సూర్యరేఖ)** దేశ ప్రధాని నరేంద్రమోదీ పిలుపుమేరకు వాస్త్ నారీ సశక్త్ పరివార్ పేరున గుడిమల్కాపూర్లోని ఉషోదయ కాలనీలోని యూ.పి.హెచ్.సి యందు 24వ తేదీ బుధవారం ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకు ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరుగుతోందని జనతా పార్టీ సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజక వర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా వంశీ మెగా హెల్త్ క్యాంప్ అందుబాటులో ఉండే వైద్యుల వివరాలు తెలుపుతూ..జనరల్ ఫిజిషియన్ గైనకాలజిస్ట్ పిల్లల వైద్యుడు మానసిక వైద్యుడు,కంటి నిపుణుడు,ఈ.ఎన్.టి నిపుణుడు సర్జన్,డెంటల్ నిపుణుడు,స్కిన్ స్పెషలిస్ట్,లు అందుబాటులో ఉంటారని తెలిపారు.ప్రజలు ఉచిత వైద్య శిబిర సద్వినియోగం చేసుకోవాలని శిబిరానికి వచ్చే వారు తమ తమ ఆధార్ కార్డ్ తప్పనిసరి తీసుకురావాలని సూచించారు.

## ఈనెల 24 నుండి 27 వరకు పిజెటిఎస్ఎయు - స్కల్తు యుజి కోర్సులలో ప్రవేశాలకు ప్రత్యేక కోటా కౌన్సిలింగ్..

**రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఇ.సి.హెచ్. విద్యాసాగర్**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్23(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం,శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని వివిధ అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులలో ప్రవేశాల కోసం ఈనెల 24 నుంచి 27 వరకు ప్రత్యేక కోటా సంయుక్త కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఇ.సి.హెచ్.విద్యాసాగర్ తెలిపారు.రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఈనెల 24 నుంచి ప్రతిరోజు ఉదయం 10 గంటలకు ఈ ప్రత్యేక కోట (ప్రత్యేక కోటా) కౌన్సిలింగ్ జరగనుందని ఆయన వివరించారు.ఈ కౌన్సిలింగ్ కు సంబంధించిన పూర్తి వివరాల కోసం విశ్వవిద్యాలయం వెబ్ సైట్ సందర్శించవచ్చని డాక్టర్ విద్యాసాగర్ సూచించారు.

## బంజారా భవనానికి రూ.2కోట్లు మంజూరు

**ఎమ్మెల్యే ఎంపీకి పాలాభిషేకం**




**సంగారెడ్డి జిల్లా,సెప్టెంబర్23(సూర్యరేఖ)** సిర్గాపూర్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి,ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్,లకు చిత్రపటానికి బంజారా నాయకులు, ప్రజలు సిర్గాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ అధ్యక్షులు తుకారం పవర్ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నారాయణఖేడ్ నియోజకవర్గంలో అత్యధిక జనాభా గల బంజారా సోదరులు ఆరాధ్య దైవంగా భావించే సేవలాల్ మహారాజ్,భవాని మాత ఆలయం కోసం రూ.2కోట్లను నియోజకవర్గ శాసనసభ్యులు సంజీవరెడ్డి, పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ కృషితో బంజారా భవనం కోసం రూ.2కోట్ల మంజూరు చేయడం జరిగింది.ఇట్టి మూలంగా సిర్గాపూర్ మండలంలోని బంజారా సోదరుల ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలుపుతూ మరి ఎమ్మెల్యే ఎంపీ పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రాజు పరశురాం,విట్టల్ నాయక్,గోవర్ధన్ నాయక్ బొజ్జ నాయక్,సర్దార్ పండరి శంకర్,లక్ష్మణ్,రవి దేవిసింగ్,తదితరులు పాల్గొన్నారు.

## శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ కాంగ్రెస్ నేతలు



**ఉప్పల్,సెప్టెంబర్23(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చీఫ్ విప్,మాజీ రవాణాశాఖ మంత్రి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డిని వారి ఇంటి దగ్గర మంగళవారం కలిసి ఘనంగా సత్కరించి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి,టిపిసిసి యూత్ మాజీ జనరల్ సెక్రెటరీ గడ్డం రవికుమార్,రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఏబ్లాక్ జనరల్ సెక్రెటరీ సర్వీ మురళిగౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విశ్వకర్మ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పబ్బోజ్ బిక్షపతిచారి తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని వారు మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

## వేదపండితుల మంత్రోచ్చరణలతో తుల్జాభవాని అమ్మవారికి పూజలు..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్23(సూర్యరేఖ)** కార్వాన్ మరాఠా బస్తీ ప్రాంతంలో గల మహిమాన్విత తుల్జాభవాని ఆలయంలో దసరా పర్వదిన నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని వేదపండితుల మంత్రోచ్ఛరణలతో అమ్మవారికి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పరమేష్ తాండేకర్,కమిటీ సభ్యులు,అమ్మవారి సేవకులు మోహన్, శ్రీనివాస్ సాగర్,గులాబ్ భాయి,మాలతి భాయ్,లలితా బాయ్,తదితరులు పాల్గొని తీర్ధ ప్రసాద వితరణ బాగస్వాములైనారు.

## తెలంగాణ శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు

**ఉప్పల్,సెప్టెంబర్23(సూర్యరేఖ)** తెలంగాణ శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డిని మంగళవారం వారి నివాసంలో ఉప్పల్,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిలు మందుముల పరమేశ్వర్ రెడ్డి,వజ్రేష్ యాదవ్ టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సరెడ్డి బూపతిరెడ్డి,లు కలిసి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ... తెలంగాణ శాసన శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి కొనసాగుతూ ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ప్రజా సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లిన వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని వారు వెల్లడించారు.



# మాధారంలో ప్రభుత్వ పాఠశాలలో పెయింటింగ్ చేసిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు






**హైదరాబాద్,సెప్టెంబర్23(సూర్యరేఖ)** ఎల్.ఎఫ్. డీసీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జరుగుతున్న 7రోజుల ప్రత్యేక శిబిరం 6వ రోజు కార్యక్రమానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ సెల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈ.విద్యాసాగర్ విచ్చేశారు.ఆయన ఎన్ఎస్ఎస్ జెండాను ఆవిష్కరించి విద్యార్థులను ప్రోత్సహించారు.మాజీ సర్పంచ్ యాదగిరి కూడా హాజరై విద్యార్థులను ఉత్సాహ పరిచారు. ప్రధాన అతిథి ప్రొఫెసర్ విద్యాసాగర్ మాధారం ప్రభుత్వ పాఠశాలలో గోడల పెయింటింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించగా ఎన్ఎస్ఎస్ విద్యార్థి వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొని గోడల పెయింటింగ్ పూర్తి చేశారు.ఈ శిబిరాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎం.ప్రశాంత్ పర్యవేక్షణలో విజయవంతంగా కొనసాగిస్తున్నారు.ఎన్ఎస్ఎస్ సభ్యుడు నవీన్ విద్యార్థులతో కలిసి చురుకుగా పాల్గొంటున్నారు.

## ఆముదాల సమ్మయ్య జ్ఞాపకార్థం సాయిభోజన్

గర్భిణీలు,బాలింతలు,డయాలసిస్ రోగులకు అన్నదానం..





**బెల్లంపల్లి,సెప్టెంబర్23(సూర్యరేఖ)**బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆముదాల సమ్మయ్య జ్ఞాపకార్థంగా సాయిభోజన్ అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు,డయాలసిస్ రోగులు,అన్నార్తులు పాల్గొని భోజనాన్ని వినియోగించుకున్నారు.ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి మాట్లాడుతూ...ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం.. అన్నదానంతో తృప్తి పరుద్దాం అని పిలుపునిచ్చారు. ఈ సేవా కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు దాతలు పాల్గొన్నారు.సంప్రదించవలసిన నంబర్లు ట్రస్ట్ మేనేజర్: 8106550532,ఫౌండర్స్ 9959269975, 9949041595, సంప్రదించవచ్చని తెలిపారు.

## ఘనంగా కాట్రియాల తాండలో దసరా ఉత్సవాలు



**రామాయంపేట,సెప్టెంబర్22(సూర్యరేఖ)** రామాయంపేట మండలం కాట్రియాల తండాలో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. దసరా పండుగ పురస్కరించుకుని దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.తాండకు చెందిన పలువురు భక్తులు భవానీ మాత మాల ధరించి తొమ్మిది రోజులపాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని వారు తెలిపారు.ఉదయం ప్రతిరోజు అమ్మవారికి అభిషేకాలు అర్చన, బోగ్ బాండర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. దసరా సందర్భంగా నా శరన్నవ రాత్రి ఉత్సవాలు ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. ఆలయ పూజారి రాజు మహారాజ్ ఆధ్వర్యంలో ప్రతిరోజు అమ్మవారికి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుడి పూజారి రాజు మహారాజు,రాజేందర్ నాయక్,బాల్య నాయక్,సర్దార్ నాయక్, నరేష్,జగన్,శ్రీకాంత్, బంజారా గిరిజన మహిళలు,తండా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోవులను రక్షించిన బజరంగ్ దళ్ నాయకులు..

కేసు నమోదు చేసిన పోలీసులు..



**నారాయణపేట,సెప్టెంబర్23(సూర్యరేఖ)**నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ గ్రామ సమీపంలో ద్వారక స్కూల్ ముందు ఉన్న వ్యవసాయ పొలంలోకి ఆటోలో గోవులను మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో తరలిస్తున్న వ్యక్తులను జాజాపూర్ బజరంగ్దళ్ నాయకులు అడ్డగించి ప్రశ్నించారు.దీంతో ఆటోడ్రైవర్ గోవులను తరలిస్తున్న వ్యక్తులను ప్రశ్నించగా వారు పొంతన లేని సమాధానం ఇచ్చారు.ఈ విషయాన్ని గమనించిన బజరంగ్ నాయకులు ఆటోలో ఉన్న ఆగోవులను నారాయణపేట పోలీస్ స్టేషన్ కు తరలించి ఆవ్యక్తులపై కేసు నమోదుచేయించారు.జాజాపూర్ బజరంగ్ దళ్ గ్రామ అధ్యక్షులు సురేష్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ నాయకుల సహకారంతో ఆగోవులను గోశాలకు తరలించారు.బజరంగ్దళ్ నాయకులను నారాయణపేట జిల్లా బజరంగ్దళ్ కమిటీ సభ్యులు అభినందించారు.ఈ కార్యక్రమంలో జాజా పూర్ గ్రామ బజరంగ్దళ్ కమిటీ సభ్యులు,గోసంరక్ష డి.నరేష్,అయ్యప్ప,బాలు,తో పాటు నారాయణపేట జిల్లా గోసంరక్ష కమిటీ సభ్యులు సందీప్,శ్రావణ్, వెంకటేష్,సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేటలో బాంబు స్కాడ్ అధికారుల తనిఖీలు..




**నిజాంపేట,సెప్టెంబర్ 23(సూర్యరేఖ)** మండల కేంద్రంలో మంగళవారం పలు దుకాణాలు,ఆలయాలను డాగ్ స్క్వాడ్ ఆధ్వర్యంలో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ...జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బాంబు స్క్వాడ్ విత్ డాగ్ తో సహా తనిఖీలు చేపట్టామని గ్రామాలలో గంజాయి మాదకద్రవ్యాలు మత్తుపదార్థాల రవాణాను అరికట్టేందుకు నిఘా పెట్టామని తెలిపారు.ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మినట్లయితే అట్టివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అలాగే ఎవరైనా మత్తు పదార్థాల వ్యాపారం చేస్తున్నారని తెలిసినా వెంటనే 100కు లేదా తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీనెంబర్ 1908కి సమాచారాన్ని అందించాలని ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాల నిర్మూలనకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సుధాకర్,ప్రకాష్,బాంబు స్క్వాడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదుర్గా మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రులు..




**నిజాంపేట,సెప్టెంబర్23(సూర్యరేఖ)** మండల కేంద్రంలో శ్రీదుర్గామాత ఉత్సవ కమిటీ 21వ వార్షికోత్సవంలో భాగంగా అమ్మవారిని హనుమాన్ దేవాలయంలో ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం చేపట్టామని గ్రామ పురోహితులు వేలేటి లక్ష్మశాస్త్రి అన్నారు.రెండోవ రోజు అమ్మవారు భక్తులకు గాయత్రి మాత రూపంలో దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ...దుర్గామాత ఉత్సవ కమిటీ 20 వసంతాలు పూర్తి చేసుకుని 21వ వసంతంలోకి అడుగుపెట్టామన్నారు.ప్రతి సంవత్సరం అమ్మవారికి గ్రామస్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో కొలుస్తారని,ఆ అమ్మవారి దయవల్ల గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పాడిపంటలు సుభిక్షంగా పండాలని కోరుకున్నారు. ప్రతి సంవత్సరం దాతల సహకారంతో అమ్మవారిని ప్రతిష్టించుకోవడం జరుగుతుందని,వారికి వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి అనుగ్రహం ఉండాలని వేడుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు చల్మేటి నాగరాజు,ఉపాధ్యక్షులు తమ్మలి రమేష్, కోశాధికారి బజార్ చిన్న తిరుమల్ గౌడ్,సదా శివలింగం,పప్పుల కిష్టారెడ్డి,లచ్చపేట రాములుగౌడ్, నాయిని వెంకటేశం,ప్రసాద్,వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,రంజిత్ గౌడ్,శ్రీకాంత్ గౌడ్,వినయ్ గౌడ్,ప్రశాంత్, బూరుగుపల్లి బాబు,బన్నీ,రాము,కమిటీ సభ్యులు గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# వరి పంట పరిశీలించిన వ్యవసాయ అధికారులు





**రామాయంపేట,సెప్టెంబర్22(సూర్యరేఖ)**ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం కార్యక్రమంలో భాగంగా వ్యవసాయశాఖ,వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో వానాకాలం సీజన్ మొదటి వారంలో ఎంటియు1010 రకం వరి విత్తనాలను ప్రతి గ్రామానికి ఇద్దరు రైతులకు అందజేయడం జరిగింది. వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల చేత రూపొందించినటువంటి నాణ్యమైన విత్తనం రైతుల ద్వారా అభివృద్ధి పరిచి మిగతా రైతులకు ఇవ్వాలనే సదుద్దేశంతో వ్యవసాయశాఖ,ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మంగళవారం వరి పంటను పరిశీలించడం జరిగింది. నాణ్యమైన విత్తనాలతో పాటుగా విత్తన దశ నుండి పంట కోత వరకు వివిధ దశల్లో చేపట్టవలసిన సస్యరక్షణ మరియు సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులను రైతులకు తెలియజేస్తూ నాణ్యమైన విత్తనం అభివృద్ధి చెందే విధంగా రామయంపేట డివిజన్ పరిధిలో రామయంపేట నిజాంపేట మండల రైతులకు అవగాహన కల్పిస్తున్నామని వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ నిర్మల,ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణతో కలిసి రామయంపేట మండలం ఆర్ వెంకటాపూర్ గ్రామంలో యాదయ్య అనే రైతు క్షేత్రాన్ని సందర్శించడం జరిగింది.చిరు పొట్ట దశలో చీడపీడలు సోకకుండా ముందు జాగ్రత్త చర్యగా కార్ టాప్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు కార్బన్డిజం మ్యాంకో జబ్ కలిగిన తెగులు మందును పిచికారి చేసినట్లయితే తర్వాత దశల్లో కాండం తొలిచే పురుగు మరియు అగ్గి తెగులును కొంతవరకు అరికట్టే అవకాశం ఉందని తెలిపారు.ఈ సందర్భంగా ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ... నాణ్యమైన విత్తనం రైతుల చేత అభివృద్ధి పరిచి మిగతా రైతులకు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం వరి పంట చిరు పొట్ట దశ నుండి గింజ పాలు పోసుకునే దశలో ఉందని,ఈ దశలో మోతాదుకు మించి యూరియా వాడకూడదని, మోదాదు మించి యూరియా వాడడం వల్ల చీరపీడలు ఎక్కువగా సోకి పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం ఉండే అవకాశం ఉందన,రైతులకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నిజాంపేట మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి వ్యవసాయ విస్తీర్ణ అధికారి సాయికృష్ణతో పాటుగా రైతులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం..



**నిజాంపేట,సెప్టెంబర్23(సూర్యరేఖ)**మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన వడ్ల బ్రహ్మయ్య(53) మంగళవారం అనారోగ్యంతో మరణించడం జరిగింది.మృతుని దహన సంస్కారాలకు గ్రామ తాజా మాజీ ఎంపిటిసి నంద్యాల బాల్ రెడ్డి,రూ.3వేల ఆర్థిక సాయం అతని కుమారునికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఆకుల మహేష్ భాజ సత్తయ్య,తిరుమలయ్య,వంగాల భాగయ్య,వడ్ల భూమయ్య,వడ్ల పరమేశ్వర్,ఒడ్డే రవి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో మొదటిసారిగా కొలువు దీరిన దుర్గమ్మ అమ్మవారు



**నిజాంపేట,సెప్టెంబర్,23(సూర్యరేఖ)**బచ్చురాజ్ పల్లి గ్రామంలో మంగళ వారం దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని మొదటిసారి అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ...గ్రామంలో ఎన్నడు అమ్మవారి విగ్రహ ప్రతిష్ట జరగలేదని ఈ వర్షాకాలం వర్షాలు సమృద్ధిగా కురవడంతో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మొదటిసారి ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు.దుర్గా అమ్మవారు రెండవ రోజు గాయత్రి మాత అలంకరణలో దర్శనం ఇవ్వడం జరిగింది.9 రోజుల పాటు గ్రామంలో అంగరంగ వైభవంగా అమ్మవారు రోజుకో అవతారంలో పూజలు అందుకోనున్నారని తెలిపారు.ఈ కార్య క్రమంలో గ్రామస్తులు చంద్రశేఖర్,లింగం రామచంద్రం మహేష్ స్వామి మధు శ్రీను,రాజు,కార్తీక్,నరేష్ మహంకాళి,ఉన్నారు.

## బెల్లంపల్లిలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల ప్రారంభం..





**బెల్లంపల్లి,సెప్టెంబర్23(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని హనుమాన్ బస్తీ 33వ వార్డులో భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దుర్గాదేవి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.బస్తీ ప్రజలు మంగళహారతులు, బ్యాండ్ చప్పుళ్లతో బాణసంచా కాలుస్తూ ఊరేగింపుగా అమ్మవారి విగ్రహాన్ని తీసుకువచ్చి మండపంలో ప్రతిష్టించారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పోలు ఉమాదేవి శ్రీనివాస్, కమిటీ సభ్యులు గోమాస తిరుపతి సాయిక్రాంతి, అనుదీప్,పటేల్ కృష్ణంరాజు,వంశీ,సన్నీ,రాంసాయి, అరుణ్ విశాల్ శేఖర్,కృష్ణ,అబిలాష్,తదితరులు పాల్గొన్నారు.భవాని స్వాములు భక్తులు,బస్తీ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందారు

# ఆలయ ప్రాంగణంలో జంబి మొక్కను నాటిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి





**రామాయంపేట,సెప్టెంబర్23(సూర్యరేఖ)** తీగలగుట్టపల్లి శ్రీకోదండరామాలయంలో మాజీ డిప్యూటీ స్పీకర్,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎం.పద్మదేవేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. సీతారామచంద్ర స్వామిని దర్శించుకున్న అనంతరం గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా ఆలయ ప్రాంగణంలో జమ్మి మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా విభాగ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పద్మదేవేందర్ మాట్లాడుతూ...తెలంగాణలో దసరా సందర్భంగా జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు చేసే ఆచారం సుదీర్ఘ చరిత్ర కలిగింది. పర్యావరణ పరిరక్షణతో పాటు హిందూ సంస్కృతి సంప్రదాయాల్లో జమ్మి చెట్టు విశిష్ట స్థానాన్ని సంపాదించింది.ప్రతి ఆలయ ఆవరణలో జమ్మి చెట్లను నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు మంచి వారసత్వాన్ని అందించగలుగుతాం" అని పేర్కొన్నారు.

# కలసికట్టుగా పని చేద్దాం.. జూబ్లీహిల్స్ లో విజయాన్ని సాధిద్దాం

### శ్రీనగర్ డివిజన్ ఇంచార్జ్,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ రమణ

### యూసఫ్ గూడ పార్టీ కార్యాలయంలో శ్రీనగర్ డివిజన్ బూత్ స్థాయి సన్నాహక సమావేశం..





**హైదరాబాద్,సెప్టెంబర్23(సూర్యరేఖ)**మన మందరం కలసికట్టుగా పని చేసి త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయాన్ని సాధిద్దామని శ్రీనగర్ డివిజన్ ఇంచార్జులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ రమణ,లు అన్నారు.జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే,హైదరాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు,స్వర్గీయ మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత గోపీనాథ్ ప్రత్యక్ష పర్యవేక్షణలో మంగళవారం యూసఫ్ గూడలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శ్రీనగర్ కాలనీ డివిజన్ స్థాయి సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బూత్ స్థాయి ఇంచార్జిలకు దిశా నిర్దేశం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్తతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని మేము మీపై ఆజమాయిషి చేయడానికి రాలేదని,మీలో ఒకరిగా మీతో పాటు నడుస్తూ మాగంటి గోపీనాథ్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లి మాగంటి సునీతమ్మ విజయమే లక్ష్యంగా కలిసికట్టుగా ముందుకు సాగుదామని సూచించారు.బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జూబ్లీహిల్స్ ఎన్నికను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు డివిజన్ స్థాయి ముఖ్యనాయకులు బూత్ స్థాయి నాయకులు, ఇంచార్జిలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ డివిజన్ పరిధిలో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,సెప్టెంబర్ 23 (సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్ కాలనీ బ్లాక్ 3లో రూ.8.5 లక్షలు,బ్లాక్ 2లో రూ. 9.5 లక్షలు,అశోక్ నగర్ కాలనీలో రూ.16 లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మల్లాపూర్ డివిజన్లో డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారం కోసం అవసరమైన నూతన డ్రైనేజీ పైప్లైన్లు వేస్తున్నట్లు తెలిపారు.ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జలమండలి డిజిఎం సతీష్,స్థానిక నాయకులు,బస్తీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

## ఓల్డ్ మల్లాపూర్ లో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం


**మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్**



**ఉప్పల్,సెప్టెంబర్ 23(సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్లాపూర్ లో డ్రైనేజీ సమస్య పరిష్కరించేందుకు జలమండలి అధికారులతో కలిసి మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ మంగళవారం పర్యటించారు.డ్రైనేజీ అవుట్ లెట్ లేని కారణంగా ఓల్డ్ మల్లాపూర్ లో దండిగి సమస్య తీవ్రంగా మారుతోందని వాటర్ బోర్డు ఏఈ శ్రీరాజ్ కు వివరించారు.శాశ్వత పరిష్కారం కోసం ఔట్లెట్ ఏర్పాటు చేయాలని కప్పర సాయికిరణ్ గౌడ్ అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఓబీసీ బొంగోని ఉమేష్ గౌడ్,మల్లాపూర్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మనోహర్,సాయి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జయంత్,జిఎస్.వినేష్ యాదవ్,మధు యాదవ్,బస్తీ వాసులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి

**తెలంగాణ రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ప్రైవేట్ బీమా సంస్థలకు ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలి..**




**బెల్లంపల్లి,సెప్టెంబర్23 (సూర్యరేఖ)** అఖిల భారత కార్మిక సంఘాల కేంద్రం,భారత మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)మంగళవారం తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బెల్లంపల్లి అసిస్టెంట్ లేబర్ ఆఫీసు కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు.అనంతరం అఖిల భారత కార్మిక సంఘాల కేంద్రం,రాష్ట్ర నాయకులు భారత మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,జిల్లా సహాయక కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లేబర్ బోర్డు కార్మికులకు సంబంధించి ప్రమాద మరణాలు సహజ మరణాలకు సంబంధించిన విచారణ నివేదికలను ప్రైవేట్ బీమా సంస్థలకు అప్పగించడం వల్ల కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరుగుతోందని,అవినీతి అవకాశాలు పెరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేట్ సంస్థల ఏజెంట్లు కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తూ డబ్బులు వసూలు చేసే పరిస్థితులు తలెత్తుతున్నాయని వారు తెలిపారు.లేబర్ బోర్డు పునాదుల నుండి కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రైవేట్ బీమా సంస్థలకు ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేసి,పాత విధానంలోనే కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అఖిల భారత కార్మిక సంఘాల కేంద్రం,భారత మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)తో పాటు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో లేబర్ బోర్డును ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి అరెపెల్లి రమేష్,షేక్ సర్వర్,పోచం, బాలయ్య నవీన్,రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుంది





**రాష్ట్ర కార్మిక మంత్రి గడ్డం వివేకానంద**



**మందమర్రి,సెప్టెంబర్23(సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ భూగర్భశాఖామంత్రి గడ్డం వివేకానంద అన్నారు.మంగళవారం జిల్లాలోని మందమర్రి పట్టణంలో కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ 82మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ...ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలను అందించడం జరుగుతుందని తెలిపారు.నిరుపేద ప్రజలకు గూడు కల్పించే ఉద్దేశంతో రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3500 వేల ఇందిరమ్మ ఇండ్లు చొప్పున కేటాయించి అర్హత గల లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అర్హత కలిగి ఉండి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కానీ వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు.సన్న బియ్యం పంపిణీ కొరకు రూ.9 వేల కోట్ల ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు.నూతన గనుల ఏర్పాటుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు.మందమర్రి ప్రాంతంలో రహదారులు, మురుగు కాలువల వ్యవస్థను అభివృద్ధి చేసి ప్రజల ఇబ్బందులు తొలగించడం జరిగిందని, రూ.50 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అమృత్ పథకం ద్వారా మందమర్రి ప్రజలకు శాశ్వత మంచినీటి సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యావ్యవస్థను పటిష్టపరిచే చర్యలలో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం సదుపాయాలను పూర్తి స్థాయిలో కల్పించి దాదాపు 10 వేల మంది నిష్ణాతులైన ఉపాధ్యాయులను భర్తీ చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని ఈ విద్య సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలిపారు.ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం రూ.500 లకే రాయితీ గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, రూ.10 లక్షల పరిమితితో రాజీవ్ ఆరోగ్యశ్రీ,ముఖ్యమంత్రి సహాయనిధి 200యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో రూ.6 లక్షల మున్సిపల్ నిధులతో నూతనంగా పునరుద్ధరించబడిన మెప్మా కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ రాజు మందమర్రి మండల తహసిల్దార్ సతీష్,లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ... ఈ కార్యాలయం 567 స్వయం సహాయక సంఘాలలోని 5 వేల 948 మంది మహిళా సభ్యులు సమావేశాలు,బ్యాంకు సంబంధిత కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు.మహిళ సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం,500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్ అందించడంతో పాటు బ్యాంకు లింకేజీ ద్వారా రుణ సదుపాయం కల్పించి ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం క్యాతనపల్లి పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు రూ.2 కోట్ల విలువైన బ్యాంకు లింకేజీ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ, మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు రెవెన్యూ ఇన్స్పెక్టర్ గణపతి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్,జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సొతుకు సుదర్శన్,మండల కాంగ్రెస్ ఇన్చార్జి కడారి జీవన్ కుమార్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రామచందర్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ నీలయ్య,మంద తిరుమల్ రెడ్డి సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆయుర్వేద మెగా హెల్త్ క్యాంపు విజయవంతం..

**వైద్య శిబిరంలో 229 మంది దీర్ఘ కాలిక రోగ గ్రస్థులకు పరీక్షలు..**




**నారాయణపేట,సెప్టెంబర్ 23 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా కేంద్రంలో భగవాన్ శ్రీధన్వంతరి 10 వ,జయంతి సందర్భంగా జాతీయ ఆయుర్వేద దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం జిల్లాలోని మార్కెట్ రోడ్ లో ఉన్న ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో ప్రజలకు ఏర్పాటు చేసిన ఆయుర్వేద శిబిరం ఉదయము 9 గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు వివిధ గ్రామాల నుండి హెల్త్ క్యాంపుకు హాజరైన ప్రజలు 229 మంది రోగగ్రస్తులు అనగా బిపి,షుగర్,కీళ్ల నొప్పులు,మూల వ్యాధి,మధుమేహం,చర్మ వ్యాధులు,అజీర్ణ సమస్యలు స్త్రీవ్యాధిగ్రస్తులకు ఉచితంగా పరీక్షలు చేసి,ఆయుర్వేద మందులు ఇవ్వడం జరిగిందని,ఆ యుర్వేదిక్ డాక్టర్ హరీష్ చక్ర,ఆయుష్ విభాగము డాక్టర్ రఘుకుమార్ మాట్లాడుతూ...ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఆయుర్వేద హెల్త్ శిబిరంలో వచ్చిన ఆయుర్వేద మెగా హెల్త్ క్యాంపు విజయవంతం అయ్యిందని తెలిపారు.ఈకార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ చంద్రమోహన్,జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శైలజ సీనియర్ ఆయుర్వేదిక్ డాక్టర్ నారాయణ,డాక్టర్ శివచందర్ గౌడ్,డాక్టర్ తిరుపతి,డాక్టర్ నాగజ్యోతి,డాక్టర్ సుధారాణి,ఆయుష్ ఫార్మా సిస్టులు సాయిబాబా, అనిత,ఎస్ఎన్ఓలు పి.సంతోష్ కుమార్,అరుణ యోగా ఇన్ స్ట్రక్చర్ స్,ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు, పాల్గొని వారి సేవలు అందించి కార్యక్రమం విజ యవంతం చేశారు.

## డీసీఎంలో మంటలు..తప్పిన పెను ప్రమాదం

**భారీగా ఆస్తి నష్టం..**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్23(సూర్యరేఖ)** మైలార్‌దేవ్‌పల్లి పోలీసు స్టేషన్ పరిధిలో మంగళవారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం తప్పింది.పల్లె చెరువు వద్ద ఓల్డ్ టైర్స్ స్క్రాప్ లోడ్‌తో నిండి ఉన్న టీఎస్.12యుడి2365 డీసీఎంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి.ఈ విషయాన్ని గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బంది,పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసింది.భారీగా ఆస్తి నష్టం సంభవించినట్లు స్క్రాప్ యజమాని పేర్కొన్నారు.స్థానికుల అప్రమత్తతతోనే పెను ప్రమాదం తప్పిందన్నారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.మంటలు ఎగిసిపడ్డ సమయంలో పొగలు దట్టంగా కమ్ముకోవడంతో స్థానికులు తీవ్ర భయాం దోళనకు గురయ్యారు.మంటలు అదుపులోకి రావడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఆర్టీసీ చార్జీల భారం ఉపసంహరించుకోవాలీ..

దేవర వంశీ.



**నాంపల్లి,హైద్రాబాద్, సెప్టెంబర్23(సూర్యరేఖ)** ముస్లింల పండుగలకు రాయితీలు హిందువుల పండుగలకు ఆర్థిక భారమా.? అని భారతీయ జనతా పార్టీ సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా వారి నివాస కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో దేవర వంశీ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వ సంస్థ టీ.జి ఆర్.టీ.సి దసరా పండుగకు హిందువులపై ఆర్థిక భారాన్ని వేయడం తగదని,హిందువుల పండుగలకు ఆర్టీసీ బస్సుల్లో 50 శాతం అదనపు భారం మోపడం తీవ్రంగా వ్యతిరేకించారు.ఈనెల 20వ తేదీ నుంచి వచ్చే నెల 5వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్రంలో విపరీతమైన బస్సు చార్జీలు పెంచుతూ పేద ప్రజల పట్ల తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ముస్లింల పండుగలకు రాయితీలు కల్పిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం,హిందువుల పండుగలకు పన్నుల మీద పన్నులు వేసి తీవ్ర బారం మోపుతున్నారని ఆరోపించారు.దసరా పండుగకు పట్టణ ప్రాంతాల నుంచి పల్లెలకు,పల్లెల నుంచి పట్టణాలకు వెళ్లే హిందువులపై ఆర్థిక భారం వేయడం ఒక్క వర్గానికి కొమ్ముకాయడమే నాని అన్నారు.పండగల సందర్భంగా ప్రభుత్వం రాయితీలు ఇవ్వాల్సింది పోయి రాక్షసంగా వ్యవహరించడం ఏమాత్రం తగదని,ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి దసరా పండగ సందర్భంగా పెంచుతున్న ఆర్టీసీ చార్జీల భారాన్ని ఉపసంహరించుకోవాలని,లేని పక్షంలో రేవంత్ సర్కార్ హిందువుల ఆగ్రహానికి గురికాక తప్పదని దేవర వంశీ హెచ్చరించారు.

# రామాయంపేట్,నిజాంపేట్ పిఎస్ పరిధులలో జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు ప్రత్యేక తనిఖీలు





**రామయంపేట,సెప్టెంబర్22(సూర్యరేఖ)** ఈ తనిఖీలలో విధ్వంస నిరోధక తనిఖీలు నార్కోటి బాంబు స్క్వాడ్,డాగ్ స్క్వాడ్ సహాయంతో రైల్వే స్టేషన్‌లు,బస్ స్టేషన్‌లు,ధాబాలు,కల్లు కాంపౌండ్లు, పాన్ షాపులు మరియు ఇతర అనుమానాస్పద ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశ్యం గంజాయి ఇతర మత్తు పదార్థాల నిర్మూలన అక్రమ రవాణా అరికట్టడం,మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ వంటి వాటి విక్రయం పైన నిఘా పెట్టడం అని తెలిపారు. గంజాయి,ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్నా రవాణా చేసినా విక్రయించినా సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. యువత తాత్కాలిక ఆనందం కోసం జీవితాలను నాశనం చేసుకోవద్దు. గంజాయి రహిత జిల్లా సాధనలో ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలి.. ఎవరైనా మత్తు పదార్థాల వ్యాపారం చేస్తున్నారని తెలిసిన వెంటనే డయల్ 100, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 1908,లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించవలసిందిగా కోరారు.

# మదర్ శాలలో అస్వస్థతకు గురైన పిల్లల ఆరోగ్యం నిలకడగా ఉంది





**అత్యవసర వైద్య సేవలు అందిస్తూ పటిష్ట చర్యలు తీసుకున్న వైద్య యంత్రాంగం..**

**ప్రభుత్వ,ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థులకు, రెస్టారెంట్లు హోటళ్లు ప్రజలకు అందించే ఆహారం విషయంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు..**

**ఆరోగ్య పరిస్థితిపై వైద్యాధికారులను ఆరా తీసిన కలెక్టర్ రాహుల్ రాజ్**

**రామాయంపేట,సెప్టెంబర్22(సూర్యరేఖ)** నాణ్యమైన వైద్య చికిత్సలు అందడంతో విద్యార్థులందరూ సేఫ్ జోన్ లోకి వెళ్లడం జరిగిందని ప్రభుత్వ,ప్రైవేట్ విద్యాసంస్థలలో పరిశుభ్రమైన వంట ప్రాధాన్యతనిస్తూ ఆహారం కలుషితం కాకుండా విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ యాజమాన్యాలను ఆదేశించారు. మంగళవారం రామాయంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించి కలుషిత ఆహారం వల్ల విద్యార్థుల అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు.వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...చేగుంట మండలం ఇబ్రహీంపూర్, మదర్ శాల ముస్లిం ప్రైవేట్ వసతి గృహంలో బీహార్ రాష్ట్రానికి సంబంధించి పిల్లలు 25 మంది వసతి పొందుతున్నారని తెలిపారు.మంగళవారం తీసుకున్న భోజనంలో నాణ్యత లోపించి 10 మంది వాంతులు, విరోచనాలతో అస్వస్థత గురి కావడం జరిగిందని, పదిమంది తీవ్ర అస్వస్థతను దృష్టిలో పెట్టుకుని 108 అంబులెన్స్ లో రామాయణంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్కు తరలించడం జరిగిందన్నారు.తక్షణ సహాయ చర్యలపై వారి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడే వరకు వైద్య సేవలు అందించాలని రామాయంపేట వైద్యాధికారులకు అధికారులకు సూచించడం జరిగిందని కలెక్టర్ వివరించారు.ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని అన్నారు. కలుషిత ఆహారం సంఘటనపై పూర్వోపరాలు తెలుసుకోవడానికి మెడికల్ బృందాన్ని కమిటీగా ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు.కమిటీ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు చేపడతామన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు, విద్యాసంస్థలు,హోటల్స్ రెస్టారెంట్లను ఆహారం పరిశుభ్రతలో భాగంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని,నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు.ఆరోగ్యంగా ఉండటానికి వంటగదిని ఆహారాన్ని శుభ్రంగా ఉంచుకోవడం. ఆహారాన్ని వండే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవడం పాత్రలు,కట్టింగ్ బోర్డులను శుభ్రంగా ఉంచడం,తాజా పదార్థాలను వాడటం, వండిన ఆహారాన్ని సరైన ఉష్ణోగ్రతలో నిల్వ చేయడం వంటివి పరిశుభ్రమైన వంటలో ముఖ్యమైనవిగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట తాసిల్దార్ రజని,డాక్టర్ శివదయాల్ వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# బెల్లంపల్లి రైల్వే స్టేషన్లో ఆధునీకరణ పనులు ప్రయాణికుల ఇబ్బందులు పెరుగుతున్నాయి





**బెల్లంపల్లి,సెప్టెంబర్23(సూర్యరేఖ)** బెల్లంపల్లి రైల్వే స్టేషన్‌లో 2వ,3వ ప్లాట్లను ఆధునీకరణ పనులు వేగంగా సాగుతున్నప్పటికీ, స్థానిక ప్రయాణికుల జీవితాలను కష్టాల్లోకి నెట్టివేసాయి.ముఖ్యంగా 2వ ప్లాట్ఫామ్ పై ఉన్న షెడ్ పూర్తిగా తొలగించబడిన కారణంగా ఎక్కడా నిలువ నీడ లేకుండా పోయింది. ఎండలో పడుతూ వర్షంలో తడవుతూ ట్రైన్ కోసం ఎదురు చూస్తున్నాం.. చిన్నపిల్లలతో ఇది చాలా కష్టం స్థానిక ప్రయాణికుడు తెలిపారు.మెట్లకింద నేలపై కూర్చోని ఎదురుచూస్తున్నాం..కనీస తాత్కాలిక షెడ్ కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుందని తెలిపారు.ఈ పరిస్థితి వలన వయోజనులు పాఠశాల విద్యార్థులు, ఉద్యోగులందరూ కష్టాలను ఎదుర్కొంటున్నారు. ఎక్కువ ఎండలో వేడి,వర్షంలో తడవడం కారణంగా సాధారణ ప్రయాణం కూడా ఇబ్బందిగా మారుతోంది. ప్రయాణికులు రైల్వే అధికారులు తక్షణం తాత్కాలిక ఏర్పాట్లు చేసి,కనీసం సాయానికి షెడ్,వర్షాశ్రయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. స్థానికులు కూడా సోషల్ మీడియాలో ఫొటోలు, వీడియోలను పంచి తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.రైల్వేశాఖ ఆధునీకరణ పనులను పూర్తి చేసే వరకు,సాధారణ ప్రయాణికుల సౌకర్యం కోసం తగిన చర్యలు తీసుకోవడం అత్యవసరం అని స్థానికులు ఆవేదనతో చెబుతున్నారు.ఇలాంటి తాత్కాలిక ఏర్పాట్లు లేకపోతే,ప్రతి రోజు వేలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు భరించాల్సి వస్తుంది. తెలిపారు.

## వైభవంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు..



**జల్ పల్లి,సెప్టెంబర్23(సూర్యరేఖ)** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అతి ప్రాచీనమైన మామిడిపల్లి శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని రెండవ రోజు మంగళవారం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ధ్వజారోహణం,అగ్ని ప్రతిష్ట,ఆవాసనం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.సాయంత్రం విష్ణు సహస్రనామ పారాయణం,దేవత ఆహ్వాన కార్యక్రమాలు నిర్వహించారు.24 బుధవారం ఉదయం 11 గంటలకు స్వామివారి తిరు కళ్యాణం జరగనుందని,ఈ వేడుకలకు వివిధ రాజకీయ నాయకులు హాజరవుతారని ఆలయ చైర్మన్ కళ్లెం నరేష్ గౌడ్ తెలిపారు.ఈ కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి స్వామివారి కల్యాణాన్ని వీక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈవో మురళీకృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు చీమలదారి చెన్నయ్య,గొండ్యాల శేఖర్ ముదిరాజ్, ఎలిగపల్లి అనిత,కానుగుల భాస్కర్, గుర్జని రాధిక,అర్చకులు సుధీర్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ స్కూలు పీఎం శ్రీవిద్యను అంగన్వాడీలోనే కొనసాగించాలి..

**తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత**




**కామారెడ్డి,సెప్టెంబర్23(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)జిల్లా నాల్గవ మహాసభలు జిల్లా కేంద్రంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు.ఈ మహాసభను ఉద్దేశించి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం గత మేనిఫెస్టో పెట్టిన విధంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని,అలాగే రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.2లక్షలు ఇచ్చి,ప్రీ ప్రైమరీ స్కూలు మరియు పిఎం శ్రీవిద్యను అంగనవాడిలోనే కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలని మాట్లాడడం జరిగింది.ఈ సభను ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ...అంగన్వాడీల పైన పని భారం పెరిగిపోతుందని,దీని తగ్గించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలిపారు.అలాగే అంగన్వాడీలకు కొత్త మొబైల్ ఫోన్లు అలాగే ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ వరకు ఏదో ఒకటి చేయించాలని, అలాగే టీచర్ల ఆయాల పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.మెనూ చార్జీలు పెంచి డబుల్ సిలిండర్ ఇవ్వాలని,అలాగే వంట పాత్రలు ఇంటి అద్దెలు చెల్లించాలని,బిఎల్ఓ డ్యూటీ రద్దు చేసి పండగ సెలవులు ఇవ్వాలని కోరారు.రికార్డులు ప్రభుత్వమే సప్లై చేసి ఐదు సంవత్సరాలలోపు పిల్లలను ప్రైవేట్ స్కూలుకు పంపకుండా అంగన్వాడి సెంటర్ లో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని,అలాగే పెన్షన్ రిటైర్మెంట్ ప్రమాద ఆరోగ్య బీమా సౌకర్యాలు కల్పించాలని కోరారు.

**నూతన జిల్లా కమిటీ ఎన్నిక..**

యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడిగా చంద్రశేఖర్ జిల్లా అధ్యక్షురాలుగా ఇందిర కార్యదర్శిగా బాబాయ్ కోశాధికారిగా సరిత ఉపాధ్యక్షులుగా లక్ష్మి యాదమ్మ అనసూయ దేవకరణ మహాదేవి, సహాయ కార్యదర్శులుగా విజయ సురేఖ సునీత సుమలత గౌరీ సవిత వీరితోపాటు 30 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బూత్ కమిటీ ఇన్చార్జిగా పిల్లి నాగరాజు నియామకం..



**హైదరాబాద్,సెప్టెంబర్ 23 (సూర్యరేఖ)** జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మా రెడ్డికి ఇన్ చార్జ్ ఇచ్చిన నేపథ్యంలో బూత్ వైస్ కమిటీల ఇన్చార్జిలను మంగళవారం ఎన్నికోవడం జరిగింది. ఉప్పల్ డివిజన్ సీనియర్ బీఆర్ఎస్ నాయకులు పిల్లి నాగరాజును బూత్ కమిటీ ఇన్చార్జిగా నియమితులయ్యారు.ఈ సందర్భంగా పిల్లి నాగరాజు మాట్లాడుతూ...నాపై నమ్మకంతో ఇచ్చిన బూత్ ఇంచార్జి బాధ్యతను సక్రమంగా నిర్వహించి అత్యధిక మెజారిటీతో బీఆరెస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ని గెలిపిస్తామని పిల్లి నాగరాజు పేర్కొన్నారు.

# మహిళలు ఆహ్లాదంగా గడిపేందుకు ఫ్యామిలీ డే ఆటపాట వేడుకలు





జిఎం రాధాకృష్ణ,సేవా సమితి అధ్యక్షురాలు శ్రీవాణి

**మందమర్రి,సెప్టెంబర్ 23(సూర్యరేఖ)** సద్దుల బతుకమ్మ,విజయదశమి పండుగను పురస్కరించుకుని మహిళలు అందరు కలసి ఒక్క దగ్గర చేరి ఆహ్లాదంగా గడపాలన్న ఉద్దేశంతో ఫ్యామిలీడే ఆటపాట వేడుకలను నిర్వహిస్తున్నామని ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ఏరియ సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు ఎన్.శ్రీవాణి రాధాకృష్ణ తెలిపారు. ఏరియాలోని సిఈఆర్ క్లబ్ లో సోమవారం సాయంత్రం ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించిన బతుకమ్మ ఆటపాట (ఫ్యామిలీడే) వేడుకలకు మహిళలు పెద్ద ఎత్తున ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ,ఏరియ సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు ఎన్.శ్రీవాణి రాధాకృష్ణ,లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ...ఈ బతుకమ్మ ప్యామిలీడే ఆట పాట వేడుక కార్యక్రమానికి విచ్చేసిన సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబీకులకు,అధికారులకు, సింగరేణి కార్మిక సంఘం నాయకులకు,సేవా సమితి సభ్యులకు,మహిళలకు పిల్లలకు,ప్రజలకు ముందస్తుగా సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు.సద్దుల బతుకమ్మ ఆట పాట కార్యక్రమానికి మీరంతా తరలి రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా ఈ వేడుకలలో భాగంగా బతుకమ్మ ఆట,పాట, డ్యాన్సుల పోటీలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం.విజయ ప్రసాద్, ఏఐటియూసి ఏరియా జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్,పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, సిఎంఓఏఐ అధ్యక్షులు రమేష్,సీనియర్ పిఓ శంకర్, అన్ని గనుల ప్రాజెక్ట్ అధికారులు మేనేజర్లు సంక్షేమ అధికారులు మహిళలు సేవాసభ్యులు లేడీస్ క్లబ్ సభ్యులు,ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# క్రమ శిక్షణతో పని చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి






జోగులాంబ జోన్-7డిఐజి.ఎల్ఎస్ చౌహాన్.

నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి..

విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామాల్లో విధిగా పర్యటించాలి..

వృత్తిపై నిబద్ధత కలిగి ఉండాలి,క్రమశిక్షణ,సమయ పాలన పాటించాలి..

**నారాయణపేట,సెప్టెంబర్ 23 (సూర్యరేఖ)** మంగళవారం జోగులాంబ జోన్ -7డిఐజి. ఎల్ఎస్ చౌహాన్ నారాయణపేట జిల్లాలోని నర్వ / మాగనూరు/ మక్తల్ పోలీస్ స్టేషన్లను వార్షిక తనిఖీల్లో భాగంగా తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఐజి.ఎల్ఎస్.చౌహాన్ కు జిల్లాఎస్పీ యోగేష్ గౌతమ్ పూల మొక్క అందించి స్వాగతం పలికారు.అనంతరం పోలీస్ స్టేషన్లలో పోలీసు అధికారులు,సిబంధితో కలిసి మొక్కలు నాటడం జరిగింది.పోలీసు స్టేషన్లోని సిబ్బంది పనితీరు, రికార్డులని ర్వహణ,పోలీస్ స్టేషన్ పరిశుభ్రత,ప్రజా సేవలపై విపులంగా సమీక్షించారు. కేసులలో దర్యాప్తు,నాణ్యత,పెండింగ్ కేసుల పరిష్కారం,క్రైమ్ ప్రివెన్షన్ చర్యలపై అధికారులతో సమీక్షించి,పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా డిఐజి పోలీసు సిబ్బంది నిర్వహించే విధుల గురించి అడిగి తెలుసుకున్నారు.ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా పై అధికారులకు తెలిపాలని,అవి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.విధులను పారదర్శకంగా నిర్వహించాలని ఆధునిక సాంకేతికతపై పట్టు సాధించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని,వారి సమస్యను క్షుణ్ణంగా తెలుసుకొని తక్షణమే పరిష్కరించే విధంగా చేయాలని,వారికి పోలీసుల పట్ల నమ్మకం భద్రత భరోసా కల్పించాలని సూచించారు.డయల్ 100 సేవల పట్ల వేగవంతంగా స్పందించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ల పని తీరు పరిశీలించడం జరిగిందని ప్రజలకు ఇంకా చేరువయ్యే విధంగా విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అం దించాలని తెలిపారు.ప్రజల భద్రత,నేర నియంత్రణ, సైబర్ నేరాల నివారణ కోసం తీసుకుంటున్న చర్యలు,మహిళల భద్రత,రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ అధికారులు వేగంగా స్పందిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని అలాగే రోడ్డు ప్రమాదా లను అరికట్టడానికి ప్రధాన రోడ్డు మార్గంలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను హాట్ స్పాట్లను గుర్తించి సంబంధిత అధికారులతో కలిసి భద్రత చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ ఇన్స్పెక్షన్ కార్యక్రమంలో డి.ఎస్.పి నల్లపు లింగయ్య,సిఐలు రాజేంద ర్ రెడ్డి,రామ్ లాల్ ఎస్ఐలు రమేష్,అశోక్ బాబు భాగ్యలక్ష్మిరెడ్డి పోలీసు సిబంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళ హత్య కేసులో వీడిన మిస్టరీ




ముగ్గురు నిందితుల అరెస్ట్

**రాజేంద్రనగర్,సెప్టెంబర్23(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ కిస్మత్ పూర్ బ్రిడ్జి క్రింద దారుణ హత్యకు గురైన మహిళ కేసులో ముగ్గురు నిందితులను రాజేంద్రనగర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. మంగళవారం నిందితుల వివరాలను రాజేంద్రనగర్ సిఐ క్యాస్ట్రోరెడ్డి వెల్లడించారు.ఈనెల 16న గుర్తు తెలియని మహిళ (32)శవం కిస్మత్ పూర్ బ్రిడ్జి కింద లభ్యమయింది.ఆ మహిళ మల్లేపల్లి ప్రాంతానికి చెందినదిగా గుర్తించామని తెలిపారు.రాజేంద్రనగర్ హైదర్ గూడ వద్ద కల్లు తాగి స్పృహ కోల్పోయిన మహిళను ముందు లంగర్ హౌస్ కు చెందిన దుర్గారెడ్డి (32) బలవంతంగా ఆటోలో కిడ్నాప్ చేసి శాతంరాయి దగ్గరలోని కేవల్ సీసీ సమీపంలోని నిర్మానుష్య ప్రాంతంలో ఆమెపై దాడి చేసి అత్యాచారం చేశాడు.అనంతరం ఆరాంఘర్ పిల్లర్ నెంబర్ 306 వద్ద ఆమహిళను వదిలి వెళ్ళిపోయాడు.ఆ తర్వాత టోలిచౌకి చెందిన దస్తగిరి ఖాన్ (26), మహమ్మద్ ఇమ్రాన్(25) తమ ఆటోలో బలవంతంగా ఎక్కించుకొని కిస్మాత్ పూర్ వంతెన కింద నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి ఆమెపై సామూహిక అత్యాచారం చేసి హత్య చేశారు. మహిళ మృతదేహాన్ని పొదల్లోకి పడేసి పారిపోయారు.ఐదు రోజులు శ్రమించి సీసీ ఫుటేజీల ఆధారంగా నిందితులను గుర్తించి విచా రణ జరపడంతో వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.మహిళ హత్య కేసును చేదించిన రాజేంద్రనగర్ పోలీసులు,ఎస్ఓటీ పోలీసులను రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ అభినందించారు.నిందితుల నుంచి రెండు ఆటోలు, 4 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

## గంజాయి సరఫరా చేస్తున్న ముఠా అరెస్టు..

కిలోన్నర గంజాయి,6.6 గ్రాముల ఎండిఎంఏ డ్రగ్స్ స్వాధీనం..



**రాజేంద్రనగర్,సెప్టెంబర్23(సూర్యరేఖ)** బెంగళూరు నుంచి అక్రమంగా గంజాయిని తీసుకొచ్చి విక్రయిస్తున్న ముఠాను స్టేట్ ఎక్స్ సైజ్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు రిమాండ్ కు తరలించారు. వారి నుంచి 1.5 కిలోల గంజాయి,6.6 గ్రాముల ఎండిఎంఏ,3 సెల్‌ఫోన్లు,ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకుని శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులకు నిందితులను అప్పగించారు.మంగళవారం ఎస్టిఎఫ్ టీం పక్కా సమాచారంతో రాజేంద్రనగర్ బుద్వేల్ స్మశాన వాటిక వద్ద చంద్రాయనగుట్టకు చెందిన మహమ్మద్ అన్వర్, మహమ్మద్ వసీమ్,సయ్యద్ మజాహర్ అలీ గంజాయి విక్రయిస్తుండగా ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. గంజాయికి అలవాటుపడ్డ ముగ్గురు యువకులు బెంగళూరు నుంచి గంజాయిని తీసుకొచ్చి చిన్న చిన్న పొట్లాలను చేసి విక్రయిస్తున్నట్లు విచారణలో పోలీసుల తెలిసింది.గంజాయి విక్రయిస్తున్న ప్రాంతం రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ కు100 మీటర్ల దూరంలో ఉండటం గమనర్హం.అసాంఘిక కార్యక్రమాలపై పోలీసుల నిఘ ఏమాత్రం ఉందో ఈ ఘటనతో అర్థమవుతుంది. ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

## మోకిలాలో బోర్ వెల్స్ ఆఫీసులో ఉన్న పరికరాలను లూటీ చేసిన గజదొంగలు..




**శంకర్ పల్లి,సెప్టెంబర్ 23(సూర్యరేఖ)** శంకర్ పల్లి మండల పరిధి మోకిల గ్రామంలో మెయిన్ రోడ్డుపైన ఉన్న షెటర్లో మహిపాల్ రెడ్డికి సంబంధించిన బోర్వెల్స్ ఆఫీస్ ఉండేది.ఆ ఆఫీసు సంవత్సర కాలం నుండి ఉన్నది. మంగళవారం ఆఫీసు ఓపెన్ చేసి చూసేసరికి పరికరాలు కనబడలేదు. దీనిని గమనించి చుట్టుప్రక్కల ఉన్న షట్టర్స్ వారితో మాట్లాడితే పెద్ద ట్రాక్టర్ తీసుకొని వచ్చి సామాన్లు అంతా ఎత్తుకెళ్లారని తెలిపారు.గత వారం రోజులుగా ఆఫీసు యజమాని బోర్ బండికి చిన్న చిన్న రిపేర్లు, ఉండటంవల్ల రోజు వారిగా ఎల్బీనగర్ వెళ్తుండేవాడు.అది చూసుకొని గజదొంగలు ఆఫీసును,బండి పరికరాలను లూటీ చేశారు. పోలీసు వారు దీనిని గమనించి, చుట్టుపక్కల ఉన్న షెటర్స్ వారితో మాట్లాడి,ఫ్లాట్ ఓనర్ తో మాట్లాడి ఆ యొక్క గజదొంగలపైన తగిన చర్య తీసుకోవాలని కోరారు.

## వ్యక్తి అదృశ్యం..



**జల్ పల్లి,సెప్టెంబర్23(సూర్యరేఖ)** వ్యక్తి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.బీహార్ రాష్ట్రానికి చెందిన సీమ అన్సారీ,తన భర్త ఖాసీం అన్సారి(42)తో కలిసి ఆరు సంవత్సరాల క్రితం జీవనోపాధి కోసం స్వగ్రామం నుండి శ్రీరామకాలనీకి వలస వచ్చారు.జల్ పల్లిలో ఓ ప్లాస్టిక్ కంపెనీలో లేబర్ గా పనిచేస్తున్నారు. ఈనెల 10న ఆమె భర్త ఉదయం 9 గంటలకు పనికి వెళుతున్నాను అని చెప్పి ఇంటి నుండి బయటకు వెళ్లి,రాత్రి 12 గంటల వరకు తిరిగి రాలేదు.ఈ విషయంపై సీమ ప్లాస్టిక్ కంపెనీ యజమాని మతిన్ కు ఫోన్ చేయగా,తన భర్త పనికి రాలేదని కంపెనీ యజమాని తెలిపాడు.దీంతో సీమ అన్సారి తన భర్త గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో,పహాడి షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సుపారి గ్యాంగ్ అరెస్టు..






**వ్యాపారి హత్యకు నిందితుల రెక్కీ**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్23(సూర్యరేఖ)** ఇద్దరి స్నేహితుల మధ్య వ్యాపార లావాదేవీల్లో విభేధాలు తలెత్తాయి.ఈ నేపథ్యంలో ఒకరు మరొకరిని హత్య చేయడానికి సుపారీ గ్యాంగ్ ని సంప్రదించారు.ఈ నేపథ్యంలో హత్యకు రెక్కీ నిర్వహించిన సుపారి గ్యాంగ్ మంగళవారం పోలీసులు వలపన్ని అరెస్టు చేశారు.మైలార్ దేవ్ పల్లి సీఐ నరేందర్ తెలిపిన వివరాల ప్రకారం... వట్టేపల్లికి చెందిన ఇమ్రాన్ ఖాన్ యాసీన్ ఖాన్,లు గతంలో పాత వాహనాలు అమ్మకము కొనుయోగలు వ్యాపారం చేసేవారు.వ్యాపార లావాదేవీలలో జరిగిన గొడవల కారణంగా ఇద్దరు విడిపోయారు. సంవత్సరం క్రితం ఇమ్రాన్ ఖాన్ హత్య చేయాలనే ఉద్దేశంతో అతని ఇంటిపై షేక్ అమీర్,మహమ్మద్ సోహెల్ దాడి చేసారు.ఇమ్రాన్ ఖాన్ ఫిర్యాదు మేరకు ఇద్దరినీ అరెస్ట్ చేసి జైలుకు తరలించారు.దాడి వెనక యాసీన్ ఖాన్ హస్తం ఉందని గుర్తించిన ఇమ్రాన్ ఖాన్ యాసిన్ ను ఎలాగైనా హత్య చేయాలని బార్కాస్ లో ఉండే సుపారి గ్యాంగ్ సైఫ్,శ్రీరామ్,షాబాజ్, షోయబ్ బావజీర్,లను ఆశ్రయించాడు.హత్య చేసేందుకు తొమ్మిది లక్షలు ఇస్తానని ఒప్పందం కుదుర్చుకొని ముందుగా నాలుగు కత్తులు వ్యాపారి ఫోటో రూ.60 వేలు అడ్వాన్స్ గా ఇచ్చాడు.మిగతా డబ్బులు పని పూర్తయ్యాక ఇస్తానని ఒప్పందం కుదుర్చుకున్నాడు.ఈ గ్యాంగ్ లో ఫలక్ నుమా పోలీస్ స్టేషన్లో హోంగార్డుగా పనిచేస్తున్న నేనావత్ శ్రీరామ్ కూడా ఉన్నాడు.ఈనెల 22న యాసీన్ ఖాన్ వట్టపల్లిలోని నైస్ హోటల్ కు వస్తాడని తెలుసుకొని రాత్రి 7:30 గంటల ప్రాంతంలో హత్య చేసేందుకు రెక్కీ నిర్వహించారు.సుఫారి గ్యాంగ్ పథకాన్ని ముందుగానే పసిగట్టిన పోలీసులు గ్యాంగ్ ను పట్టుకునేందుకు ప్రయత్నించగా పోలీసులను చూసి గ్యాంగ్ పారిపోయింది.పారిపోతున్న గ్యాంగ్ ను పోలీసులు వెంబడించి ఇద్దరిని అరెస్ట్ చేశారు. గ్యాంగ్ లోని మహమ్మద్ సైఫ్ (21),నేనావత్ శ్రీరామ్ (35)లతో పాటు సుపారికి ప్రధాన సూత్రధారి ఇమ్రాన్ ఖాన్ ను అతని ఇంటి వద్ద అరెస్ట్ చేశారు.రెండు కత్తులు,మూడు మొబైల్ ఫోన్లు,మూడు ద్విచక్ర వాహనాలు,పదివేల నగదును స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించారు.పరారీలో ఉన్న మిగతా ముగ్గురు సభ్యులను పట్టుకునేందుకు టీంను ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

## బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రవినాయక్ శుభాకాంక్షలు తెలిపిన పోతగాని గోపాల్ గౌడ్




**పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎన్ వివిఎస్ఎస్ ప్రభాకర్**

**హైదరాబాద్,సెప్టెంబర్23(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ ఎస్.టి.మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన రవినాయక్ నేనావత్ మంగళవారం రాష్ట్ర కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించబోతున్న శుభసందర్భంగా వారు ఉదయం నాచారం శ్రీహనుమాన్ దేవాలయం లో పెద్దలు,మాజీ ఎమ్మెల్యే ఎన్వివిఎస్ఎస్ ప్రభాకర్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి వారి ఆశీర్వచనం తీసుకొని ర్యాలీగా రాష్ట్ర కార్యాలయానికి తరలి వెళ్లారు.గిరిజన ఆదివాసీ తెగల సాంస్కృతిక నృత్యాలు నడుమ భారీ ర్యాలీతో రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రా రావు ఆశీస్సులు పొంది రాష్ట్ర కార్యాలయంలోకి అడుగుపెట్టాడు. కార్యాలయంలో పండితుల వేద మంత్రాలతో పూజలు నిర్వహించి, ఆశీర్వచనం తీసుకొని కార్యకలాపాలు మొదలుపెట్టడం జరిగింది. కార్యక్రమంలో రవి నాయక్ ను ఘనంగా శాలువాతో సత్కరించి జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## కార్మెల్ డిగ్రీ కళాశాలలో విజయవంతంగా జాబ్ మేళా






**మందమర్రి,సెప్టెంబర్23(సూర్యరేఖ)** నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో కార్మెల్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించారు. పట్టణంలోని కార్మెల్ డిగ్రీ కళాశాలలో ఆదిలాబాద్ కథోలికా మెత్రాసన,డాన్ బాస్కో వారి ఆధ్వర్యంలో కార్మెల్ డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించడంతో కార్యక్రమం విజయవంతం అయ్యింది. ఈ జాబ్ మేళాలో కార్మెల్ డిగ్రీ కాలేజ్ డైరెక్టర్ డా. ఫాదర్ జేవియర్ రెక్స్ జె,ఫాదర్ జిజో యువత విభాగ డైరెక్టర్, ఫాదర్ సాఫిన్,డోన్ బాస్కో జాబ్ మేళా నిర్వాహ డైరెక్టర్ ఫాదర్ జస్టిన్,లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్మెల్ డిగ్రీ కళాశాల డైరెక్టర్ డా.ఫాదర్ జేవియర్ రెక్స్ జె మాట్లాడుతూ... ప్రపంచం మొత్తం కూడా సాంకేతిక కృత్రిమ పరిజ్ఞానంతో నడిపించబడుతు న్నదని,ఉద్యోగ అన్వేషణ చేస్తున్న అభ్యర్థులు అంద రూ నైపుణ్యాలతో పోటీ ప్రపంచాన్ని ఎదుర్కోవడా నికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ మెగా జాబ్ మేళాకు దాదాపు 400 పైగా అభ్యర్థులు పాల్గొనగా అందులో 210 మంది ఎంపిక అవగా,ఎంపికైన 60మందికి నియామాక పత్రాలు అందజేశారు. ఇందులో ప్రసిద్ధి చెందిన 22 కంపెనీల ప్రతినిధుల బృందం నియామక నిర్వాహకులు ఒకే వేదిక పైకి వచ్చి నిరుద్యోగ యువతి యువకుల నుండి దరఖాస్తులు స్వీకరించి ఇంటర్వ్యూ నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా ఆదిలాబాద్ పీఠం యూత్ డైరెక్టర్ ఫాదర్ జిజో (జిజో)ఫాదర్ జస్టిన్ మాట్లాడుతూ యువతి యువకుల భవిష్యత్తును చక్కదిద్దడం కోసం ఇలాంటి ఎన్నో జాబ్ మేళాలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంతోమంది ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించగా ప్రత్యేకంగా యూత్ మెంబర్స్ వాలంటీర్లుగా ఎంతో కృషి చెయ్యడంతో ఈ జాబ్ మేళ విజయవంతం అయ్యింది.

## సమాజంలో అన్ని వర్గాలకు కొత్త జీఎస్టీ విధానం మేలు చేస్తుంది..

**ఎంపీ ధర్మపురి అరవింద్**



**కామారెడ్డి,సెప్టెంబర్23(సూర్యరేఖ)** నూతన జిఎస్టి విధానం ద్వారా ప్రధాని నరేంద్రమోడీ భారతీయులకు నవరాత్రి బహుమతిని ఇచ్చారని ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు.భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సమాజంలోని అన్ని వర్గాలకు కొత్త జీఎస్టీ విధానం మెయిల్ చేస్తున్నది.ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని,రోజువారి సామాగ్రిపై18 శాతం నుండి ఐదు శాతానికి జీఎస్టీ తగ్గించాలని,దీంతో మధ్యతరగతి కుటుంబాలకు వినలేని ప్రయోజనం కలుగుతుందన్నారు.శాతం నుండి 18 శాతం జిఎస్టి తగ్గిందని లైఫ్ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంలు గణనీయంగా తగ్గుముఖం పడతాయని అన్నారు. కొత్త జీఎస్టీ యూనిఫామ్ ద్వారా దేశ జిడిపి ఒక శాతం పెరిగే అవకాశం ఉందని ఎంపీ అన్నారు. అర్బన్ ఎమ్మెల్యే దాన్పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వంలో టాక్సీలు ఎక్కువ ఉన్నప్పటికీ జీఎస్టీ విధానం అమల్లోకి తీసుకొచ్చి తగ్గించిన కూడా 2024 25లో రికార్డు స్థాయిలో 2208 లక్షల కోట్ల జిఎస్టి కలెక్షన్ ఉండేదని అన్నారు.జన కళ్యాణం కోసం జీఎస్టీ ద్వారా వచ్చిన డబ్బుతోనే ఇన్నేళ్లుగా 144 వందే భారత్ ట్రైన్లు డిఫెన్స్ ఎక్స్పోర్ట్ రైళ్ల ఆధునికరణ 20 కోట్ల మంది భారతీయులకు ఉచిత రేషన్ బియ్యం పంపిణీ వంటి అనేక రకాల సంక్షేమ పథకాలు కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తుందని ఆయన అన్నారు.

## ప్రతి ఇంటా పండగ..

**జీఎస్టీ తగ్గింపు దేశానికి మోదీ చారిత్రాత్మక దసరా,దీపావళి కానుక..**
**కొత్త జీఎస్టీతో పేదలకు డబుల్ బొనాంజా..**
**పన్నుల వల నుంచి విముక్తి..**
**రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్22(సూర్యరేఖ)** జీఎస్టీ తగ్గింపు మన దేశానికి ప్రధాని నరేంద్రమోదీ అందజేసిన చారిత్రాత్మక దసరా,దీపావళి కానుకని రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ అన్నారు.తగ్గిన జిఎస్టి పన్నుభారాన్ని ప్రజలు వ్యాపారస్తులు దుకాణం యాజమానులు స్వాగతిస్తున్నారని ఆయన అన్నారు.జీఎస్టీ తగ్గింపు హర్షిస్తూ మంగళవారం రాజేంద్రనగర్ లోని ఆయన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వై.శ్రీధర్ మాట్లాడుతూ...జీఎస్టీని పలు వ్యాపార సంస్థలు స్వాగతిస్తున్నాయన్నారు. వైద్యానికి సంబంధించిన మందులు వైద్య పరికరాలు ఆరోగ్య భీమాలపై పూర్తిగా జిఎస్టి ఎత్తివేయడంతో పాటు ఇతర వాటిపై 18 శాతం నుండి ఐదు శాతానికి పన్ను మినహాయింపు నిర్ణయం ఎంతో అభినందనీయం అన్నారు.ప్రతి వ్యాపార స్థలాల్లో జీఎస్టీ తగ్గింపు వివరాలతో కూడిన బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. దేశవ్యాప్తంగా ప్రజలు మోడీ చారిత్రక నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.జీఎస్టీ సంస్కరణలతో దేశ ఆర్థిక వృద్ధి వేగవంతం అవుతుందని,వ్యాపారాన్ని సులభతరం చేస్తాయని,పెట్టుబడులు మరింత ఆకర్షణీయంగా మారుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.జీఎస్టీ సంస్కరణలతో దుకాణదారులు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు.దేశీయ ఉత్పత్తులపై కేంద్రం ప్రత్యేక శ్రద్ధ పెడుతోందని అన్నారు.




# ఆయన నాలో ఎప్పటికప్పుడు కొత్తదనాన్ని నింపుతున్నారు

యంగ్ హీరోయిన్ రుక్మిణి వసంత్ 'సప్త సాగరాలు దాటి' చిత్రంతో వచ్చి ఓవర్ నైట్ స్టార్‌గా మారిపోయింది. ప్రస్తుతం ఈ అమ్మడు నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'కాంతార చాప్టర్:1'. రిషబ్ శెట్టి స్వయం దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రాన్ని హెూంబలే ఫిల్మ్స్ భారీ డ్జెట్‌తో నిర్మిస్తోంది. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో అక్టోబర్ 2న థియేటర్స్‌లోకి రాబోతుంది. ఈ క్రమంలో.. ప్రమోషన్స్ జోరు పెంచిన చిత్రబృందం వరుస అప్డేట్స్ విడుదల చేస్తున్నారు.తాజాగా, ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్ లాంచ్ చేయగా.. ఈ ఈవెంట్‌లో పాల్గొన్న రుక్మిణి ఆసక్తికర కామెంట్స్ చేసింది. "నా ఈ సినిమాలో అవకాశం ఇచ్చినందుకు మూవీ టీమ్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రిషబ్ శెట్టి మొదటి నుంచి నన్ను ప్రోత్సహిస్తున్నారు. ఆ ప్రోత్సాహంతోనే నేను ఇప్పుడు ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలోనే ఇలాంటి గొప్ప పాన్ ఇండియా మూవీలో అవకాశం అందుకున్నాను. నిజంగా ఇది నా అదృష్టంగా భావిస్తున్నాను. చాన్స్ ఇచ్చిన రిషబ్ శెట్టికి కృతజ్ఞతలు తెలియజేయడానికి నా దగ్గర పదాలు లేవు. ఆయన ఎప్పటికప్పుడు నాలో కొత్తదనాన్ని నింపుతూ.. నన్ను ప్రోత్సహిస్తూ ఇప్పుడు మీ ముందు యువరాణిలా నిల్చోబెడుతున్నారు. దీనికి ఆయనకు నేను రుణపడి ఉంటా. షూటింగ్ సమయంలో రిషబ్ శెట్టి నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. నా జీవితాన్ని పూర్తిగా మార్చేసిన 'కాంతార' నాకు మరో జీవితాన్ని ప్రసాదిస్తుందని భావిస్తున్నా" అని చెప్పుకొచ్చింది.



# అర్జున్ దాస్ దశ తిరుగుతోంది


వయసు చిన్నదే అయినా విలనీ పండించడంలో తనదైన ముద్ర వేస్తున్న అర్జున్ దాస్ చేసింది తక్కువ సినిమాలే. అయినా సరే ప్రేక్షకుల్లో తగినంత గుర్తింపు ఉంది. ముఖ్యంగా అతని బేస్ వాయిస్ కున్న ఫాలోయింగ్ అంతా ఇంతా కాదు. కల్కి 2898 ఏడి కోసం ప్రత్యేకంగా వాయిస్ ఓవర్ చెప్పించారంటే తన రీచ్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఓజి టీజర్ లో అలాంటోడు మళ్ళీ తిరిగి వస్తున్నాడంటే డైలాగు మారుమ్రోగిపోవడానికి కారణం కూడా ప్రత్యేకంగా అనిపించే గొంతే. ఇమ్రాన్ హష్మీతో పాటు విలన్ గా అర్జున్ దాస్ కూడా ఓజిలో ప్రతినాయకుడిగా నటిస్తున్నాడు. ఇది పెద్ద బ్రేక్ అవుతుందనే నమ్మకంతో ఉన్నాడు.అజిత్ గుడ్ బ్యాడ్ అగ్లీలో విలన్ గా డ్యూయల్ రోల్ చేసి మెప్పించిన అర్జున్ దాస్ కు ఇప్పుడు బాలీవుడ్ అవకాశాలు తలుపు తడుతున్నాయి. రణ్వీర్ సింగ్ హీరోగా ఫర్హాన్ అక్తర్ దర్శకత్వంలో రూపొందబోయే డాన్ 3లో విలన్ గా అర్జున్ దాస్ నే సంప్రదించారని ముంబై టాక్. లుక్ టెస్ట్, శాంపిల్ షూట్ చేసి సరిపోతాడనుకుంటే వెంటనే అడ్వాన్స్ ఇచ్చేందుకు రెడీగా ఉన్నారట. అమితాబ్ బచ్చన్, షారుఖ్ ఖాన్ లాంటి లెజెండరీ హీరోలు చేసిన పాత్ర కావడంతో రణ్వీర్ సింగ్ డాన్ 3 కోసం చాలా ప్రిపేర్ అవుతున్నాడు. ఇంకా ప్రారంభం కానప్పటికీ స్క్రిప్ట్ స్టేజిలోనే ఒకటికి పదిసార్లు వడబోత చేస్తున్నారు. నిజంగా అర్జున్ దాస్ కనక డాన్ 3కి ఎంపికైతే బాలీవుడ్ లో మెల్లగా జెండా పాతేయొచ్చు. అసలే అక్కడ విలన్ల కొరత తీవ్రంగా ఉంది. అందులోనూ డాన్ ఫ్రాంచైజ్ అంటే క్రేజ్ ఖచ్చితంగా ఉంటుంది. మరి అర్జున్ దాస్ కి ఆ అదృష్టం రాసిపెట్టి ఉందో లేదో చూడాలి. తెలుగులో ఆక్సిజన్ తో ఎంట్రీ ఇచ్చిన ఇతను మళ్ళీ బుట్టబొమ్మలోనే కనిపించాడు. రెండూ పెద్దగా ఆడలేదు. తమిళ డబ్బింగులు మాస్టర్, విక్రమ్, ఖైదీ ఎక్కువ పేరు తీసుకొచ్చాయి. ఇప్పుడు ఓజి రూపంలో కనక బ్లాక్ బస్టర్ అందుకుంటే ఇక్కడా బిజీ అయిపోవచ్చు. ఆల్రెడీ పలువురు నిర్మాతలు కలిశారట కానీ ఓజి రిజల్ట్ వచ్చాకే చెబుతానని అన్నాడట.



# ఇక అందరూ సైడ్ అవ్వాల్సిందే !

ఇండస్ట్రీ లోకి చాలామంది హీరోయిన్లు వస్తున్నారు. ఇందులో కొంతమంది సక్సెస్ అవుతుంటే... మరికొంతమంది సక్సెస్ అయ్యేందుకు చాలా కష్టపడుతున్నారు.ఇక మరికొంతమంది హీరోయిన్లు... అతి తక్కువ కాలంలోనే పెద్ద సినిమాల్లో ఛాన్సులు కొట్టేస్తున్నారు. అయితే ఇలాంటి కేటగిరీలోకి హీరోయిన్ రుక్మిణి వసంత్ కూడా వస్తారు. కర్ణాటక కు చెందిన రుక్మిణి వసంత్ 2019 నుంచి ఇండస్ట్రీలో రాణిస్తున్నారు. కన్నడ, తమిళ్, తెలుగు లో ఇప్పటికే సినిమాలు చేశారు ఈ అందాల తార. తెలుగులో అప్పుడో ఇప్పుడు ఎప్పుడో అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యారు. జూనియర్ ఎన్టీఆర్ చేస్తున్న డ్రాగన్ సినిమాలో కూడా ఆమెకు ఛాన్స్ దక్కింది. అయితే... ఈ రుక్మిణికి కాంతార చాప్టర్ 1 లో కూడా ఛాన్స్ దక్కింది. ఈ సినిమా దసరా కానుగా రిలీజ్ కానుంది. ఇలాంటి నేపథ్యంలో కాంతార చాప్టర్ 1 మూవీ ట్రైలర్ రిలీజ్ అయింది. ఇందులో హీరో రిషబ్ శెట్టితో రొమాన్స్ కూడా చేసిన విజువల్స్ వైరల్ గా మారాయి. ముఖ్యంగా ఆమె గ్లామరస్ ఫోటోలు కూడా ట్రెండింగ్ లోకి వచ్చాయి. ఇక ఈ ఫోటోలు చూసిన సినీ ప్రియులు స్పందిస్తున్నారు. రుక్మిణి వసంత్ కూడా రష్మిక, సాయి పల్లవి లాగే మరో 10 ఏళ్లు ఇండస్ట్రీని షేక్ చేయడం గ్యారెంటీ అంటున్నారు. డ్రాగన్ సినిమా రిలీజ్ అయితే తెలుగులో నెంబర్ 1 హీరోయిన్ అయ్యే ఛాన్స్ ఉన్నట్లు చెబుతున్నారు.

# దయచేసి ఆ వార్తలు నమ్మకండి..



బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ తెలుగు, హిందీ భాషల్లో వరుస సినిమాలతో ఫుల్ బిజీ బిజీగా గడుపుతున్నారు. ఈక్రమంలో ఆయన ఓ సినిమాలో వాల్మికి మహర్షి పాత్రలో నటిస్తున్నట్లు ఏఐతో క్రియేట్ చేసిన పలు వీడియోలు వస్తున్నాయి. ఇక అది చూసిన అక్షయ్ కుమార్ ఫుల్ ఫైర్ అయ్యాడు. ట్విట్టర్ ద్వారా ఈ విషయంపై క్లారిటీ ఇస్తూ కీలక నోట్ రిలీజ్ చేశారు. "గత కొద్ది కాలంగా కొన్ని తప్పుడు వార్తలు ప్రచారం అవుతున్నాయి. దీనిపై నేను క్లారిటీ ఇవ్వదలుచుకున్నాను. నేను మహర్షి వాల్మీకి పాత్రలో నటిస్తున్నట్లు.. ట్రైలర్ కూడా విడుదలైనట్లు కొన్ని వీడియోలను చూశాను. అవి ఏఐని ఉపయోగించి సృష్టించబడ్డాయని నేను స్పష్టం చేయాలనుకుంటున్నాను. అవన్నీ ఫేక్ దయచేసి మీరు నమ్మకండి. దారుణమైన విషయం ఏమిటంటే.. కొన్ని వార్తా ఛానెల్‌లు ఇవి నిజమైనవా లేదా మార్ఫింగ్ చేయబడినవా అని కూడా ధృవీకరించకుండా వార్తలు రాశారు. నేటి కాలంలో, మోసపూరిత ఏఐ ద్వారా తప్పుదారి పట్టించే కంటెంట్ చాలా వేగంగా ఉత్పత్తి అవుతుంది. నిజమైన వాటికంటే అవే ఎక్కువ వేగంగా వైరల్ అవుతున్నాయి. దీనిని గమనించాలని అభ్యర్థిస్తున్నాను. ఏదైనా సమాచారాన్ని షేర్ చేసే ముందు దాన్ని పరిశీలించాలని కోరుతున్నా. వాస్తవాన్ని మాత్రమే ప్రజలకు అందించాలని మీడియా సంస్థలకు విజ్ఞప్తి చేస్తున్నాను" అని రాసుకొచ్చారు. కానీ ఆ సినిమా పేరును మాత్రం రివీల్ చేయలేదు. దీంతో ఈ పోస్ట్ చూసిన వారంతా 'రామాయణ' గురించే అని చర్చించుకుంటున్నారు.

# ఆశ, అంధకారానికి మధ్య జరిగే యుద్ధం



దర్శకుడు ప్రశాంత్ వర్మ, మరో సూపర్ హీరో సినిమా 'అధీర' కోసం ఆర్.కె.డి స్టూడియోస్‌తో కలిసి పని చేయ బోతున్నారు. ఈ సినిమాతో కళ్యాణ్ దాసరి హీరోగా పరిచయం అవుతుండగా, కీలక పాత్రలో ఎస్.జే.సూర్య కనిపించనున్నారు. రివాజ్ రమేష్ దుగ్గల్ నేతృత్వంలోని ఆర్కేడీ స్టూడియోస్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా వస్తున్న ఈ చిత్రం భారతీయ ఇతిహాసాల స్ఫూర్తితో, గ్రేట్ విజువల్స్‌తో తెరకెక్కుతోంది. శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ ఎస్.జే.సూర్య ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. క్రూరమైన రాక్షసుడిలా ఉన్న సూర్య ముందే కళ్యాణ్ దాసరి మోకాళ్లపై కూర్చుని ధైర్యంతో పైకి చూస్తూ మోడరన్ వార్ అవతార్‌లో ట్రూ సూపర్ హీరోలా ఈ పోస్టర్‌లో కనిపించారు. ఇది ఆశ, అంధకారం మధ్య జరిగే యుద్ధం. ధర్మాన్ని రక్షించడానికి కళ్యాణ్ దాసరి తన సూపర్ పవర్స్‌ని ఉపయోగిస్తారు. అద్భుతమైన యాక్షన్, స్టంట్స్, గ్రేట్ విజువల్స్, హై వోల్టేజ్ డ్రామాతో ఈ సినిమా థియేటర్స్‌లో థండర్‌క్లాప్ ఎక్స్‌పీరియెన్స్ అందించనుంది అని మేకర్స్ తెలిపారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,